
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528


కృష్ణ | సోమవారం 6 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 273 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# కేరళ ఎన్నికలపై యుద్ధం ప్రభావం



కేరళ ఎన్నికలపై వార్ ఎఫెక్ట్.. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్, బీజేపీల్లో ఎవరికి బెనిఫిట్

ఈ ఎన్నికల్లో ఇది ఏ పార్టీకి లాభం చేకూరుస్తుంది?

గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మంది!

2



## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

- బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
- బీజేపీ మహావిజయంతో ప్రజల్లో భరోసా పెరుగుతుంది
- ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్కతేల్చి శిక్షిస్తాం: ప్రధాని మోదీ



## రళలో ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది

- కేరళ యువతకు సరైన ఉద్యోగాలు లేవు
- ఫలితంగా గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారు
- ఇకపై అలాంటి అవసరం రాకుండా కేరళను అభివృద్ధి చేస్తాం
- కున్నతునాడు నియోజకవర్గంలో అమిత్ షా వ్యాఖ్యలు

## నీటిసంరక్షణ, జలవనరుల పరిరక్షణపై
# వందరోజుల కార్యాచరణ

- సాగునీటి సంఘాల సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం
- నీటిసంరక్షణ, జలవనరుల పరిరక్షణకు 100 రోజుల కార్యాచరణ ప్రకటించిన చంద్రబాబు
- సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా కార్యాచరణ అమలు చేసేలా ప్రణాళికలు
- ఏప్రిల్ 21 నుంచి జూలై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలి
- జూలై 10 నుంచి 14 జూలై పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలి



**అమరావతి**

రాష్ట్రంలో నీటి భద్రత సాధిస్తే ఇతర రంగాల్లో అభివృద్ధి సుసాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కరవు రహిత ఆంధ్రప్రదేశ్ చేయటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వేసవి కంటే ముందు 6 మీటర్లు, వర్షపు సీజన్ పూర్తి అయ్యే నాటికి 3 మీటర్ల లోతులో భూగర్భజలాలు అందుబాటులో ఉండాలని ఆయన నిర్దేశించారు. రేపటి నుంచి వంద రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే నీటి సంరక్షణ-జలవనరుల పరిరక్షణ కార్యాచరణను సీఎం ప్రకటించారు. నేటి నుంచి (ఈ నెల 6వ తేదీ) రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంపై సాగునీటి సంఘాలు, మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయితీరాజ్, అటవీ, పశు సంవర్ధక శాఖలు సంయుక్తంగా ఈ జల సంరక్షణ కార్యక్రమాల్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా - మిగతా3లో



## బాబూ జగజ్జీవన్ రామ్.. ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మహా వ్యక్తి

ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోంది

మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడి

**అమరావతి**

ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మహోన్నత వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్ అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, నేతలు, కంచర్ల శ్రీకాంత్, - మిగతా3లో

## ‘ప్రతీకారం తీర్చుకోవడానికి ఓటు వేయండి’



- ప్రజలకు మమతా బెనర్జీ పిలుపు
- ఎస్ఐఆర్‌లో పేర్లు తొలగించడంపై మమతా ఆగ్రహం
- ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపు

# ప్రైవేటుకు ‘నై’, సర్కారుకు ‘సై’

- ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న బాలికల సంఖ్య
- ‘ప్రైవేటు’ కంటే సర్కారు విద్యా సంస్థల్లోనే ఎక్కువ మంది విద్యార్థినులు
- కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పాఠశాలలో 3 వేల మందికి పైగా అమ్మాయిలు
- ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రభుత్వ చదువులకే ప్రాధాన్యం



**అమరావతి**

ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు ఎక్కువగా ఉన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలను పరిశీలించినా, విద్యార్థినుల సంఖ్య అధికంగానే కనిపిస్తోంది. ఓ వైపు విద్య పై సమాజంలో అవగాహన పెరుగుతోంది. మరోవైపు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల వల్ల బాలికా విద్యకు ఇచ్చే ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో మరో ఆసక్తికరమైన అంశం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో బాలురు కంటే బాలికల సంఖ్య గణనీయంగా ఉంది. ఫలితంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో బాలికల కంటే - మిగతా3లో

## ఫుడ్ అండ్ సేఫ్టీ బృందాల
# విస్తృత తనిఖీలు



- పాలలో యూరియా, డిటర్జెంట్ కలుపుతున్నట్లు గుర్తింపు!
- రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల పాటు ముమ్మర తనిఖీలు
- పాలలో యూరియా, డిటర్జెంట్లు, రసాయనాల గుర్తింపు

**అమరావతి**

రాజమహేంద్రవరం కల్తీ పాల మృతుల ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. కల్తీ పాలు తాగి ఏకంగా 17 మంది అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మరో ఇద్దరు పసిపిల్లలు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో విలవిల్లాడుతున్నారు. ఈ విషాదం తర్వాత ప్రభుత్వ యంత్రాంగం ఒక్కసారిగా కదిలింది. అప్రమత్తమైన ‘ఆహార భద్రత-ప్రమాణాల శాఖ’ కల్తీ రాయుళ్లపై కొరడా ఝుళిపించింది. గత 15 రోజులుగా అన్ని జిల్లాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టింది. ఈ దాడుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. మనం తాగుతున్న పాలలో నీళ్లకు బదులు ఏకంగా ప్రాణాంతక రసాయనాలు - మిగతా3లో

## కాంగ్రెస్‌కు ‘బబ్బర్ షేర్’ ప్రచారం

- మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు: రాహుల్ గాంధీ
- అసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వ్యాఖ్య



# కేరళ ఎన్నికలపై యుద్ధ ప్రభావం

ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికలపై పశ్చిమాసియా యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. కేరళ ఆర్థిక వ్యవస్థకు 'గల్ఫ్ దేశాలే' ప్రాణాధారం. కానీ ఇప్పుడు అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం కేవలం ఆర్థిక వ్యవస్థనే కాదు, కేరళ ఎన్నికల ఫలితాలను సైతం శాసించేలా కనిపిస్తోంది. ఓట్లు వేసేందుకు స్వదేశానికి వచ్చే ప్రవాస భారతీయుల సంఖ్య భారీగా పడిపోతుండటంతో నువ్వా నేనా అన్నట్లు అనేక నియోజకవర్గాల్లో పోటీ నెలకొంది. కాగా, ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే అధికారం నిలబెట్టుకోవడానికి ఎల్‌డీఎఫ్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సైతం గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తోంది. మరోవైపు, బీజేపీ కూడా ఈ సారి ఎన్నికల్లో విజయం సాధించాలని శాయశక్తులా పోరాడుతోంది.? మరి ఈ పరిస్థితుల్లో గల్ఫ్ యుద్ధం కేరళ ఎన్నికల ముఖచిత్రాన్ని ఎలా మార్చేస్తుందో ఈ కథనంలో చూద్దాం.




**గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మంది!**

సాధారణంగా కేరళ ఎన్నికలు వస్తున్నాయంటే చాలు గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మందికి పైగా ప్రవాస భారతీయులు ప్రత్యేక విమానాల్లో వచ్చి మరీ తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. కానీ ఈ ఎన్నికల్లో ఆ సంఖ్య అనూహ్యంగా 5,000 కంటే దిగువకు పడిపోతుందని అంచనా. యుద్ధం కారణంగా ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు, గగనతల ఆంక్షలతో విమాన సర్వీసుల రద్దు, గల్ఫ్ దేశాల్లో తలెత్తిన సెలవుల సంక్షోభం దీనికి ప్రధాన కారణాలు. యుద్ధ భయంతో దుబాయ్, దోహా తదితర ప్రాంతాల్లోని కంపెనీలు తమ ఉద్యోగుల సెలవులను కేవలం 10–12 రోజులకు కుదించాయి. దీంతో ఒక్క ఓటు కోసం వేలకు వేలు ఖర్చుపెట్టుకుని కేరళ రావడం ప్రవాసులకు ఆర్థికంగా పెను భారంగా మారింది. ఏకంగా 2.4 లక్షల మంది ఓవర్సీస్ ఓటర్లు నమోదు చేసుకున్నప్పటికీ ఈసారి పోలింగ్ బూత్‌లకు వచ్చేవారి సంఖ్య రికార్డు స్థాయిలో పడిపోనుంది. కేరళ రాజకీయాల్లో కేవలం వందల ఓట్ల తేడాతోనే అభ్యర్థుల తలరాతలు మారుతుంటాయి. ప్రవాస ఓటర్ల రాక తగ్గడం స్వింగ్ సీట్లలో భారీ ప్రభావం చూపనుంది. ముఖ్యంగా వడకర, నాదాపురం, పొన్నాని, చావక్కాడ్ లాంటి నియోజకవర్గాల్లో ప్రవాస ఓటర్ల ప్రభావం అత్యధికం. గతంలో ముస్లిం లీగ్ , యూడీఎఫ్? అనుబంధ సంస్థలు ఫ్లైట్స్ బుక్ చేసి మరీ ఓటర్లను రప్పించేవి. కానీ ఇప్పుడు ఈ ఓటర్లు గల్ఫ్‌కే పరిమితం కావడం యూడీఎఫ్?నకు గట్టి ఎదురుదెబ్బగా మారే అవకాశముంది. ఇదే అదనుగా ఆయా స్థానాల్లో పట్టు సాధించాలని ఎల్‌డీఎఫ్, ఎన్‌డీఏ కూటములు వ్యూహాలు రచిస్తున్నాయి.

ఓటింగ్‌తో పాటు, గల్ఫ్ ఆర్థిక సంక్షోభం ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా మారింది. గల్ఫ్‌లో పనిచేస్తున్న కేరళ వాసులు ఏటా 2.16 లక్షల కోట్ల రూపాయలను తమ స్వరాష్ట్రానికి పంపిస్తుంటారు. కానీ యుద్ధం కారణంగా ఈ ఏడాది అందులో 20 శాతం కోత పడనుందని అంచనా. కొంత మంది ఉద్యోగాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.

**గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ప్రవాసులకు తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే**

రక్షణ కవచం అని అధికార ఎల్?డీఎఫ్? ప్రచారం చేస్తోంది. స్థానికంగా ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, గల్ఫ్ పై అతిగా ఆధారపడటం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విపక్ష యూడీఎఫ్? విమర్శిస్తోంది. గల్ఫ్?లో ఉన్న భారతీయులను రక్షించే సత్తా కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఎన్‌డీఏ ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ప్రవాసులు రాలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో కేరళ రాజకీయాల్లో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే "వాట్సాప్ ఓటు". గల్ఫ్‌లో ఉండే ఒక్కో వ్యక్తి తన కుటుంబంలో కనీసం 4 నుంచి 8 ఓట్లను ప్రభావితం చేయగలడని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో పార్టీలు ఇప్పుడు విమాన టికెట్లకు బదులు డిజిటల్ ప్రచారంపై దృష్టి పెట్టాయి. దుబాయ్ నుంచి చేసే ఒక్క వీడియో కాల్, స్థానికంగా జరిగే పది సభల కంటే ఎక్కువ ప్రభావం చూపుతుందని పార్టీలు నమ్ముతున్నాయి. ఓటర్లు భౌతికంగా గల్ఫ్ లోనే ఆగిపోయినా వారి నిర్ణయాలు మాత్రం స్మార్ట్‌ఫోన్ల ద్వారా కేరళ రాజకీయాలను శాసిస్తున్నాయి. "మిడిల్ ఈస్ట్" ఎఫెక్ట్‌ను దాటుకుని ఏప్రిల్ 9న ఏ పార్టీ విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

# రళలో ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది

కేరళలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం ఊపందుకుంది. ఈ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును మెరుగుపరచడానికేనని కేంద్ర హోంమంత్రి అమిత్? షా వ్యాఖ్యానించారు. 2014 లోక్?సభ ఎన్నికల తర్వాత కేరళలో ఎన్?డీఏ ఓట్లు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇది అనువైన సమయమని పేర్కొన్నారు. అయితే, కేరళలో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు తమకు మద్దతు అవసరమని షా నొక్కి చెప్పారు. ఎర్నాకుళం జిల్లా కున్నతునాడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న షా, ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఈ ఎన్నికలు కేవలం ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని తొలగించి ఎన్?డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసమే కాదు. ఇవి కేరళ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికలు. భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన మొట్టమొదటి రాష్ట్రం కేరళే. ఇక్కడి యువత ఎంతో ప్రతిభావంతులు, తెలివైనవారు, కానీ వారికి సరైన ఉద్యోగాలు లేవు. ఫలితంగా వారు ఉద్యోగాల కోసం ఇతర గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. అయితే, ఇకపై అలాంటి అవసరం లేకుండా ఇక్కడే వారికి ఉద్యోగాలు లభించేలా ఒక గొప్ప కేరళను నిర్మించాలని మేము ఆశిస్తున్నాం. ప్రపంచం నలుమూలలా కమ్యూనిస్టు పార్టీ కనుమరుగైపోతోంది. అలాగే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కూడా అంతరించిపోతోంది. నేడు, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో యావత్తు దేశం ముందుకు సాగుతోంది.



2014 లోక్‌సభ ఎన్నికల్లో, కేరళ నుంచి వచ్చిన ఓట్లలో 14 శాతం ఎన్?డీఏ కూటమికి దక్కాయి. కాబట్టి ఎన్?డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది."

**ఆ మార్క్సిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్‌ను ప్రారంభించారు!**

మరోవైపు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ మార్క్సిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్‌ను ప్రారంభించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేంద్ర నిధులతో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల పేర్లు మార్చి, వాటి ఘనతను తన ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు. "ప్రధాని మోదీ ప్రతి పేద వ్యక్తికీ 5 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారు. అలాగే, జాతీయ రహదారి 66 నిర్మాణానికి అయ్యే ఖర్చులో 100 శాతాన్ని మోదీనే భరిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి విజయన్ భారీ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా, జాతీయ ఆరోగ్య మిషన్ కోసం ప్రధానమంత్రి మోదీ రూ. 600 కోట్లు పంపిస్తున్నారు, కానీ అక్కడ ఫొటోలు పెట్టుకోవడానికి స్థలం లేదన్న సాకుతో దాన్ని మూసివేశారు. నిన్న రాహుల్ గాంధీ వచ్చి పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు. కానీ అది కేరళలో కాదు, పాకిస్తాన్‌లో" అని షా వ్యాఖ్యానించారు.

**'భారత్ మాతను అత్యున్నత పీఠంపై నిలపడానికే మేం రాజకీయాల్లో ఉన్నాం'**

మరోవైపు, తిరువనంతపురం బహిరంగ సభలోనూ అమిత్ షా మాట్లాడారు. ఈ సారి కేరళలో తమ ప్రభుత్వాన్నే ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ఎవరు కూడా ప్రజలకు మంచి చేయలేదని, వారంతా అవినీతికి పాల్పడ్డారని షా ఆరోపించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, శబరిమల ఆలయ బంగారు కేసులో నిందితులను జైలులో పెడతామని హామీ ఇచ్చారు. భారత్ మాతను అత్యున్నత పీఠంపై నిలపడానికే తాము రాజకీయాల్లో ఉన్నామని షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 140 అసెంబ్లీ స్థానాలకు గానూ కేరళలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. అలాగే మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 23తో ముగియనుంది. కాగా, కేరళలో అధికారంలో ఉన్న సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) చూస్తోంది. మరోవైపు, రాష్ట్రంలో దాదాపు దశాబ్ద కాలంగా ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది.

# 'ప్రతీకారం తీర్చుకోవడానికి ఓటు వేయండి'

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్‌ఐఆర్)పై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియలో అనేక మంది పేర్లు తొలగించారని ఆరోపించారు. అయితే, ప్రజల పేర్లను తొలగించినందుకు ప్రతీకారం తీర్చుకోవడానికి, అలాగే ఎస్‌ఐఅర్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాల్లోనే మీ ప్రతిస్పందన కనిపించాలన్నారు. అలాగే ఎస్‌ఐఆర్‌లో పేర్లు గల్లంతైన వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మమతా సూచించారు. ముర్షిద్షబాద్‌లోని సంషేర్‌గంజ్ జరిగిన ఎన్నికల సభలో మమతా బెనర్జీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితా తొలగింపునకు కేంద్ర ప్రభుత్వాన్ని పరోక్షంగా బాధ్యులుగా చూపిస్తూ మమత విమర్శించారు. ధైర్యం ఉంటే నేరుగా పోటీ చేయాలని వ్యాఖ్యానించారు. అలాగే, కొందరు బూత్ ఏజెంట్లు ప్రలోభాలకు లోనుకాకుండా పార్టీ ప్రయోజనాలను కాపాడాలని కోరారు. కొన్నిచోట్ల ఈవీఎం యంత్రాల పనితీరుపై కూడా ఆమె అనుమానాలు వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో యంత్రాలు పనిచేయకుండా చేసే ప్రయత్నాలు జరుగుతాయని ఆరోపించారు. అలాంటి సందర్భాల్లో మరమ్మతులు చేయకుండా కొత్త యంత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేయాలని కార్యకర్తలను ఆదేశించారు.



**'వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిలిచా'**

ముస్లింల ప్రయోజనాల కోసం తాను పోరాడుతున్నానని, వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిలిచినట్లు మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కానీ ఈ విషయంలో బీజేపీ తనపై తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. అయితే, వక్ఫ్ చట్ట అమలుతో ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలను ప్రస్తావించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రాణనష్టాలు జరిగినట్లు గుర్తుచేశారు. అయితే, ఆ హింసాత్మక ఆందోళనలకు టీఎంసీ ప్రేరేపిస్తోందని బీజేపీ ఆరోపించింది. ఈ ఆరోపణలను సైతం మమతా ఖండించారు.

**టీఎంసీ పాలనలో ఉద్యోగ అవకాశాలు పెరిగాయి!**

ఇదిలా ఉండగా, టీఎంసీ పాలనలో మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన యువతకు విద్యా అవకాశాలు పెరిగాయని మమతా పేర్కొన్నారు. వారు ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు. అయితే, సమాజం పురోగమిస్తోందని, కానీ ప్రత్యర్థి పార్టీలు దాన్ని సహించలేకపోతున్నాయని మమతా తెలిపారు. టీఎంసీ వరుసగా నాలుగోసారి పదివిలోకి వస్తే, మహిళల కోసం అమలు చేస్తున్న లక్ష్మీర్ భండార్ పథకాన్ని కొనసాగిస్తామని, జీవితకాల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, నిరుద్యోగ యువత కోసం ప్రారంభించిన బంగ్లార్ యువ సాథి పథకం కింద నెలకు రూ.1500 చొప్పున సహాయం అందిస్తామని తెలిపారు.

**అలాగైతే ముందు వాళ్లే రాజీనామా చేయాలి!**

అసెంబ్లీ ఎన్నికల కారణంగా అభివృద్ధి పనులు నిలిచిపోయా యని మమత పేర్కొన్నారు. ఎన్నికల సంఘం దాదాపు 500 మంది అధికారులను బదిలీ చేసిందని, ఎన్నికల తర్వాత పనులు మళ్లీ ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే, ఎన్నికల సంఘం చర్యలపై కూడా ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్‌ఐఆర్ పేరుతో కొంత మంది ఓటర్లను బెదిరిస్తున్నారని, మరికొందరిని తొలగిస్తున్నారని ఆరోపిం చారు. ఓటర్ల జాబితాలో చొరబాటుదారుల పేర్లు ఉంటే, గతంలో ప్రధానమంత్రి, హోంమంత్రి కూడా వారి ఓట్లతోనే గెలిచారని మమతా అన్నారు. కాబట్టి వారే ముందుగా రాజీనామా చేయాలని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉపయోగించిన జాబితానే ఈసారి ఎందుకు ఉపయోగించలేదని మమతా ప్రశ్నించారు.

**బంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరం**

కాగా, బంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏప్రిల్ 23, 29 రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా అధికార, విపక్ష పార్టీలు పావులు కదుపుతు ముందుకు సాగుతున్నాయి.


## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

బంగాల్‌లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించిన బంగాల్‌ను టీఎంసీ సర్కార్ వలసలకు కేంద్రంగా మార్చిందని దుయ్యబట్టారు. బంగాల్‌లో శాంతిభద్రతలకు అంతిమ యాత్ర నిర్వహించేందుకు టీఎంసీ కంకణం కట్టుకుందని ప్రధాని విమర్శించారు. ఈ ఎన్నికలు అధికార పక్షం వ్యాపింపజేస్తున్న భయం, బీజేపీ కల్పిస్తున్న భరోసా మధ్య పోరుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను రక్షించేందుకు వా.×.=., జ.ూా.ూా.ను టీఎంసీ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పు ప్రమాదకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్క తేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికలు భయం లేకుండా స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని ప్రధాని మోదీ తెలిపారు.



"పోలింగ్ రోజు టీఎంసీ గూండాలు మిమ్మల్ని(ప్రజలను) ఎంత బెదిరించినా కూడా చట్టంపై నమ్మకం ఉంచాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ నుంచి భయం పారిపోతుంది. బీజేపీ మహావిజయంతో భరోసా పెరుగుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను. ఈసారి ఎన్నికల తర్వాత వారి (టీఎంసీ)పాపాల లెక్క పూర్తిగా తేలుస్తాం. వెతికి వెతికి మరీ లెక్కిస్తాం. మే 4వ తేదీ తర్వాత చట్టం తనపని తాను చేస్తుంది. ఎంత పెద్ద గూండా అయినా సరే ఈసారి శిక్ష తప్పదు. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ పట్ల భయం ఉంటే, మరోవైపు బీజేపీ పట్ల మీకు నమ్మకం ఉంది. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ వారి కమీషన్ల దందా, అవినీతి పట్ల భయం ఉంటే, మరోవైపు అభివృద్ధిని వేగవంతం చేయగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది. ఒకవైపు చొరబాటుదారుల బెదద పట్ల భయం ఉంటే, మరోవైపు రాష్ట్రం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది." ఈ క్రమంలోనే 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి 'మహిళా రిజర్వేషన్ల చట్టం'ను అమలు చేసేందుకు అవసరమైన బిల్లులను ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తుందని గుర్తు చేశారు. "ఇప్పటివరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మన సోదరీమణులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించింది. మేము 3 కోట్ల మంది సోదరీమణులను 'లఖ్‌పతి దీదీ' లుగా మార్చాము. ఈ క్రమంలోనే దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో మహిళల పాత్ర మరింత పెరగడం అత్యంత ఆవసరం. అందుకే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేలా మా ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే బంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న సోదరీమణులందరూ ఈ రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేలా చేయడానికి ప్రస్తుతం కృషి చేస్తున్నాం. అందుకే ఏప్రిల్ 16– 18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశాం. మన తల్లులు, సోదరీమణులకు దక్కాల్సిన ఈ హక్కు గత 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇకపై ఎటువంటి జాప్యం చేయడం సముచితం కాదు. కూచ్ బెహార్ వేదికగా దేశంలోని అన్ని రాష్ట్రాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. జనాభా నియంత్రణలో ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, సీట్ల కేటాయింపు విషయంలో ఎటువంటి నష్టాన్ని ఎదుర్కోవు. అందరూ లబ్ధి పొందుతారు. అన్ని రాష్ట్రాల భాగస్వామ్యం, ప్రతి ఒక్కరి హక్కులు సురక్షితంగా ఉంటాయి. మహిళల కోసం అదనపు సీట్లను పెంచడం ద్వారా రాష్ట్రాలు భారీ ప్రయోజనాలను పొందేలా చూడాలనే విషయాన్ని పార్లమెంటులో బలంగా ముద్ర వేయాలని మేము కోరుకుంటున్నాం." అని ప్రధాని మోదీ అన్నారు.

## కాంగ్రెస్‌కు 'బబ్బర్ షేర్' ప్రచారం



లఅసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ఆయన ఎప్పుడు కూడా ఎవరితో దురుసుగా ప్రవర్తించలేదన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతం కూడా ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచటమే అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున బిశ్వనాథ్ జిల్లాలో ప్రచారం చేసిన రాహుల్, బీజేపీ, అసోం సీఎం హిమంత బిశ్వశర్మపై విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మపై తమ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చర్యలు తీసుకుంటుందని రాహుల్ హామీ ఇచ్చారు. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా, ఆయన్ను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. "అసోంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గర్గ్ రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా కాంగ్రెస్? సిద్ధాంతం. మేం అధికారంలోకి వస్తే వందరోజుల్లో జుబీన్ గార్గ్ కేసులో విచారణ జరిపి బాధ్యులకు శిక్షపడేలా చూస్తాం. 6 గిరిజన జాతులకు ఎస్టీ హోదా కల్పిస్తాం. తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసే మొదటిపని నెలవారీ నగదు బదిలీ కింద ప్రతి మహిళ ఖాతాలో డబ్బు జమ చేస్తాం. చిరు వ్యాపారం చేయాలనుకునే మహిళల ఖాతాలో 50వేలు జమచేస్తాం. కాంగ్రెస్ బబ్బర్ షేర్ ప్రచారం చేస్తున్నాడని మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు"

**హిమంత క్షమాపణలు కోరినా, ఆయనపై చర్యలు తప్పవని స్పష్టం**

హిమంత నేతృత్వంలోని బీజేపీ సర్కారు ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వద్ద ఉందని అన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని దిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని బీజేపీ ఏటీఎంలా మార్చేశారని విమర్శించారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అప్పుడు హిమంత క్షమాపణలు కోరినా, ఆయనపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. "మీ ముఖ్యమంత్రి 24 గంటలూ అర్థం లేని మాటలు మాట్లాడుతూనే ఉంటారు. కాంగ్రెస్? నాయకులు అసోంను విభజించడానికి ఎప్పుడూ చూడలేదు. వారు ఎప్పుడూ ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించలేదు. అయితే, మీ ముఖ్యమంత్రి మాత్రం నిరంతరం రాష్ట్రాన్ని విభజించి, ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. హిమంత బిశ్వ శర్మ అసంబద్ధమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఆయన భారతదేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి కాబట్టే ఇలా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోని 'సింహాలు' తనను జైలులో పెడతారని ఆయనకు తెలుసు."

అసోం ప్రజల ప్రయోజనాల కంటే, కొన్ని కార్పొరేట్ గ్రూపుల లాభం కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాతో సహా కేంద్ర నాయకత్వాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. అసోం వనరులను పారిశ్రామికవేత్తలకు అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. "దిల్లీలో కూర్చున్న ఆయన వ్యాపార భాగస్వాములు నరేంద్ర మోదీ, అమిత్ షా మిమ్మల్ని వారి వ్యక్తిగత ఏటీఎంలా మార్చేశారు. మీ భూమిని అంబానీ, అదానీ, బాబా రామ్‌దేవ్‌లకు అప్పగించారు. ఆయన ఈ భూమిని ఉచితంగా ఇవ్వరు. బదులుగా ఈ వ్యక్తులు ఆయనకు తమ మద్దతును అందిస్తున్నారు. ట్రంప్ ట్వీట్ పంపినప్పుడల్లా మోదీ వణికిపోతుంటారు." అని రాహుల్ గాంధీ అన్నారు.

# ప్రైవేటుకు 'నై', సర్కారుకు 'సై'

-మొదటిపేజీ తరువాయి

బాలురు సంఖ్య అధికంగా ఉంటుంది. ఇది మన సమాజంలో నెలకొని ఉన్న ఆర్థిక పరిస్థితులు, ఆలోచనలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రాథమిక స్థాయిలో బాలబాలికల మధ్య వ్యత్యాసం తక్కువగానే ఉన్నప్పటికీ ఉన్నత పాఠశాల స్థాయికి వెళ్లేసరికి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు సంఖ్య, ప్రైవేటు బడుల్లో బాలుర సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఎయిడెడ్?లో కలిపి ఈ సంవత్సరం బాలికలు 17.34 లక్షల మంది చేరగా, కేవలం 15.47 లక్షల మంది బాలురు మాత్రమే చేరారు. దీనికి విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బాలుర సంఖ్య 19.81 లక్షల మంది ఉండగా, 15.59 లక్షల మంది బాలికలు చదువుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఆసక్తికరమైన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలల్లో అత్యధికంగా విద్యార్థినులు చదువుతున్నారు. ఒక్క ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాలలో 3,323 మంది విద్యార్థులు ఉన్నారు. డోన్ బాలికల ఉన్నత పాఠశాలల్లో 1,137 ఉండగా, ఆదోని బాలికల ఉన్నత స్కూల్లో 1,724 మంది అమ్మాయిలు చదువుతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా బాలికలు చదువుతున్న పాఠశాలగా ఎమ్మిగనూరు నిలిచింది. దీనికి సమీపంలోని బీసీ సంక్షేమ వసతి గృహం నుంచే సుమారు 500 మంది విద్యార్థినులు వస్తుండటం గమనార్హం. ప్రతి ఏడాది కొత్త ప్రవేశాలు 800 మందికి పైగా పొందుతున్నారు. ఏ తరగతి గదిని చూసినప్పటికీ విద్యార్థినులతో కిక్కిరిసి కనిపిస్తోంది. బాలికలకు ప్రత్యేకంగా ఉండడంతో తల్లిదండ్రులు ఇక్కడ ప్రవేశాలకు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారు. ఈ పాఠశాలలోను కూడా అనేక సమస్యలు విద్యార్థిలను వేధిస్తున్నాయి.

విద్యార్థులు ఎదుర్కొంటున్నా సమస్యలు:-

ఎమ్మిగనూరు బాలికల ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల కొరత ఉంది. దీంతో విద్యార్థినులు వరుసలో నిల్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

50 సెక్షన్లకు గానూ ప్రతి సెక్షన్?కు ఒక తరగతి చొప్పున 50 గదులు అవసరం అవుతుంది. కానీ ఇక్కడ ప్రస్తుతం 35 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందులోనూ 18 శిథిలావస్థ స్థితికి చేరాయి.

చాలా వరకు తరగతుల్లో గదుల కొరత ఉండడం చేత ఒక్కో క్లాస్?లో 70-80 మంది పిల్లల్ని కిక్కిరిసేలా కూర్చోబెడుతున్నారు.



వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 8 గదులను అసంపూర్తిగా వదిలేశారు. ప్రస్తుతం వాటిని తరగతులకు వినియోగిస్తున్నారు.

15 తరగతులను చెట్ల కింద, వరండాలో నిర్వహిస్తున్నారు.

ప్రత్యేక ల్యాబ్?లు, లైబ్రరీల కోసం మరిన్ని గదులు కావాల్సి ఉంది. దీంతో ప్రస్తుతం వీటిల్లోనూ తరగతులు నిర్వహిస్తున్నారు.

భోజనశాల, వంటలు చేసేందుకు ప్రత్యేక గదుల కొరత ఉంది. దీంతో పిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ బడులపైనే మక్కువ: ప్రభుత్వం ప్రత్యేకంగా బాలికల కోసం ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో వారికి హాస్టల్ సదుపాయం, అలాగే ప్రత్యేకంగా బాలికల కోసం సంక్షేమ వసతి గృహాలను కూడా ప్రవేశ పెట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా బాలికల విద్య పట్ల అవగాహన క్రమంగా పెరుగుతోంది. ఉచిత పాఠ్య పుస్తకాలు, విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తల్లిదండ్రులను ఎంతోగానో ఆకట్టుకుంటున్నాయి. అన్ని సదుపాయాలతో ఆవాసాలకు సమీపంలోనే ప్రభుత్వ బడులు ఉండడం కూడా ఇందుకు గల మరో కారణంగా చెప్పచ్చు.

**ఇప్పటికీ సురక్షితం కాదని కొందరూ భావిస్తున్నారు:**

ఆర్థిక పరిస్థితుల కారణంగా కొంతమంది అమ్మాయిలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారు. బాలురును మాత్రం ప్రైవేటు బడులకు పంపిస్తున్నారు. అమ్మాయిలను వసతి గృహాల్లోనే ఉంచుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివించడాన్ని ఇప్పటికీ సురక్షితం కాదని కొందరూ భావిస్తున్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతం, మరికొన్ని ఇతర ప్రాంతాల్లో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నాయి. దీంతో వారిని ఎంత చదివించినా పెళ్లి చేసి, పంపించాలి అనే దృక్పథం నేటికీ కొనసాగుతోంది. ప్రాథమిక స్థాయిలో ఫీజులు తక్కువగా ఉండటం వల్ల కొంతమంది బాలికలను ప్రైవేటు బడుల్లో జాయిన్ చేయిస్తున్నారు. తర్వాత అధిక ఫీజులతో ప్రభుత్వ ఉన్నత స్కూళ్లల్లోనే అమ్మాయిలను చేర్పిస్తున్నారు.

# ఫుడ్ అండ్ సేఫ్టీ బృందాల విస్తృత తనిఖీలు

-మొదటిపేజీ తరువాయి

కలుపుతున్నట్లు నిర్ధారణ అయింది. అమాయకుల ప్రాణాలతో భారీ మూల్యం చెల్లించాక అధికారులు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. ఫుడ్ అండ్ సేఫ్టీ బృందాలు విస్తృతంగా దాడులు చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా పాలలో కల్తీని గుర్తించేందుకు మొత్తం 517 పాల నమూనాలను (శాంపిల్స్) సేకరించారు. వీటిలో 28 నమూనాల్లో నాణ్యతా లోపాలు ఉన్నట్లు ప్రాథమికంగా తేలింది. ఒక నమూనాను 'మిస్ బ్రాండ్' (తప్పుడు బ్రాండింగ్)గా అధికారులు గుర్తించారు. ఏకంగా 36 మంది వ్యాపారులు కనీస లైసెన్సులు లేకుండానే పాల దందా చేస్తున్నట్లు తేల్చారు. సేకరించిన నమూనాలను తదుపరి పరీక్షల కోసం కాకినాడ, హైదరాబాద్, చెన్నై నగరాల్లోని అత్యున్నత ప్రయోగశాలలకు (ల్యాబ్స్) పంపారు. ల్యాబ్ ఫలితాలు వచ్చిన వెంటనే జాయింట్ కలెక్టర్ (జేసీ) సమక్షంలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు.

**పాలలో యూరియా, సర్ఫ్!**

కల్తీ ఘటన జరిగిన రాజమహేంద్రవరం ఉన్న తూర్పుగోదావరి జిల్లాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇక్కడే అత్యధికంగా నమూనాలు సేకరించారు. ఈ జిల్లాలో వరుస తనిఖీలు చేసి ఏకంగా 705 నమూనాలను సేకరించారు. వీటిలో 15 నమూనాల్లో ప్రాణాంతక లోపాలు బయటపడ్డాయి. ఒక శాంపిల్‌లో ఏకంగా 'యూరియా' కలిపినట్లు నిర్ధారణ అయింది. ఎనిమిది నమూనాల్లో బట్టలు ఉతికే 'డిటర్జెంట్' ఉన్నట్లు తేలింది. ఇవి తాగితే పేగులు దెబ్బతినే ప్రమాదం ఉంది. రెండు నమూనాల్లో 'మాల్టోడెక్స్ట్రిన్' అనే ప్రమాదకర రసాయనాన్ని కలిపారు. మరో ఐదు నమూనాల్లో పాలు చిక్కగా కనిపించేందుకు భారీగా నీరు కలిపినట్లు గుర్తించారు.

**జిల్లాల వారీగా కల్తీ బాగోతం**

కల్తీ మాఫియా రాష్ట్రమంతా విస్తరించినట్లు ఈ తనిఖీల్లో



స్పష్టమైంది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా కల్తీ జరుగుతోంది. అనంతపురం జిల్లాలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఒకే చోట 100 లీటర్ల నాణ్యత లేని పాలను పట్టుకున్నారు. వాటిని వెంటనే సీజ్ చేశారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా 32 చోట్ల తనిఖీలు నిర్వహించారు. మచిలీపట్నంలో 20 లీటర్ల నాణ్యత లేని బాదం పాలను గుర్తించారు. అలాగే నీరు కలిపిన పాలలో ఫ్యాట్ (కొవ్వు) శాతాన్ని తనిఖీ చేశారు. కనీసం 5% ఉండాల్సిన ఫ్యాట్ కేవలం 3.5% మాత్రమే ఉన్నట్లు తేల్చారు. కాకినాడ జిల్లాలో 12 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. 10 నమూనాలు సేకరించారు. ఒక చోట పాలలో నాసిరకం పాలపొడి కలిపినట్లు గుర్తించారు. వెంటనే 5 కేజీల నాసిరకం పాలపొడిని సీజ్ చేసి వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. చిత్తూరు జిల్లాలోనూ కల్తీ రాయుళ్లు రెచ్చిపోయారు. 37 నమూనాలను సేకరించారు. ఏడింటిలో నాణ్యత లోపం ఉన్నట్లు తేలింది. పాలకోవాలో 'మైదా పిండి' కలుపుతున్నారని బయటపడింది. పాలలో కూడా నాసిరకం పాలపొడి కలుపుతున్నారని నిర్ధారించారు. గుంటూరు జిల్లాలో 21 నమూనాలను సేకరించారు. నాలుగింటిలో వెన్న శాతం దారుణంగా పడిపోయినట్లు గుర్తించారు. మిగిలిన ఫలితాలు రావాల్సి ఉంది. ఉత్తరాంధ్రలోనూ తనిఖీలు సాగాయి. విశాఖపట్నంలో 38 నమూనాలు, శ్రీకాకుళంలో 15 నమూనాలను సేకరించారు. ఈ నమూనాల ప్రయోగశాల ఫలితాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

# రాంగ్ ట్రాక్‌లో తమ్ముళ్లు.. దారికి తెచ్చే పనిలో సీఎం

**గుంటూరు** : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య సమన్వయం కుదరడం లేదన్న విమర్శలు పెరిగిపోతున్నాయి. తాము చెప్పిన పనులు జరగడం లేదని, అధికారుల నుండి సరైన గౌరవం దక్కడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగానే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఏకంగా పది గంటల పాటు ధర్నాకు దిగడం, గదిలో బంధించుకుని నిరసన తెలపడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. తాము సిఫార్సు చేసిన వారికే పోస్టింగ్ ఇవ్వాలన్న పట్టుదల, అధికారులపై ఒత్తిడి తేవడం వంటి పరిణామాలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని పార్టీ అధిష్టానం భావిస్తోంది.ఎమ్మెల్యేల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ ఉద్రేకాలకు అడ్డుకట్ట వేసేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. ఎమ్మెల్యేలందరూ తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని, నిరంతరం ఒత్తిడికి గురవుతున్న వారు మెడిటేషన్ చేయాలని ఆయన సూచించారు. గతంలో కూడా చంద్రబాబు తన కేబినెట్ సహచరులకు, అధికారులకు ఈషా ఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం ఉంది. ఇప్పుడు మళ్ళీ అదే పద్ధతిలో ఎమ్మెల్యేల మనసులను ప్రశాంతం చేయాలని, వారు ప్రజల మధ్య సంయమనంతో ఉండేలా చేయాలని బాబు భావిస్తున్నారు.చాలామంది ఎమ్మెల్యేలు తాము గెలిచిన నియోజకవర్గాలకు మేమే కింగులం అనే భావనలో ఉండటం వల్లే ఇలాంటి ఘర్షణలు తలెత్తుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులపై హుకుం జారీ చేయడం, వారి గౌరవానికి భంగం కలిగించడం ద్వారా పనులు జరగవని, అది కేవలం అరాచకానికి దారితీస్తుందని చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. పెన్షన్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అధికారం అంటే బాధ్యత అని, అది అహంకారానికి వేదిక కాకూడదని హితవు పలికారు. ధ్యానం ద్వారా ఎమ్మెల్యేలలో ఉన్న ఆ అహంకారాన్ని తొలగించి, వారిని సేవా మార్గంలోకి మళ్లించడమే బాబు లక్ష్యంగా కనిపిస్తోంది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పోలీస్ స్టేషన్లు, ఎస్పీ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం వంటి చర్యలు గత ప్రభుత్వం చేసిన తప్పులను గుర్తు చేస్తున్నాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈసారి కేవలం హెచ్చరికలతోనే సరిపెట్టకుండా, ఎమ్మెల్యేల పనితీరుపై నిఘా పెట్టడమే కాకుండా వారికి మానసిక వికాస తరగతులు నిర్వహించాలని ఆలోచిస్తున్నారు. ఒకవేళ ధ్యానం, యోగా వంటి శిక్షణల తర్వాత కూడా ఎమ్మెల్యేల తీరు మారకపోతే, కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టమైన సంకేతాలు పంపారు.ప్రస్తుత రాజకీయాల్లో కేవలం గెలిస్తే సరిపోదు, ప్రజల ముందు ఎలా ప్రవర్తిస్తున్నామనేది కూడా ముఖ్యమని చంద్రబాబు నమ్ముతారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలందరికీ ప్రొఫెషనల్ ట్రైనర్లతో వర్క్‌షాప్‌లు నిర్వహించే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కంటే కూడా నాయకుల ప్రవర్తనే ఎన్నికల్లో కీలకం కానుందని, అందుకే ఎమ్మెల్యేలు తమ బాడీ లాంగ్వేజ్ ను మార్చుకుని, అధికారులతో కలిసి పనిచేయాలని అధిష్టానం నిర్దేశించింది. ఈ మెడిటేషన్ మంత్రం ఎంతవరకు ఎమ్మెల్యేలలో మార్పు తెస్తుందో వేచి చూడాలి.

## నీటిసంరక్షణ, జలవనరుల పరిరక్షణపై వందరోజుల కార్యాచరణ

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

**నేటి నుంచి ప్రారంభం:**

ఏపీలోని 60,000 మంది సాగునీటి సంఘాల సభ్యులకు ఈ కార్యక్రమ నిర్వహణ చేప్టటే కీలక బాధ్యతలను సీఎం అప్పగించారు. నీటి భద్రత అంశంలో ప్రజలను భాగస్వాములను చేయాలని దీన్నో ప్రజా ఉద్యమంగా మలచాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నాలుగు దశల కార్యాచరణను చంద్రబాబు ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టాలని ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ఏప్రిల్ 21 నుంచి జూలై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలని, జూలై 10 నుంచి 14 జూలై పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం సూచించారు. నీటి పొదుపును కీలకాంశంగా తీసుకుని ప్రతీ నీటి బొట్టనూ ఒడిసిపట్టేలా చూడాలని అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ చేపట్టాలని సూచించారు. నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని సామూహిక బాధ్యత అని సీఎం వివరించారు.ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, ప్రతి ఎకరాకు నీరందించడం, ప్రతీ రైతుకు భరోసా ఇవ్వటం లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. శాఖల సమన్వయంతో అమలు: వివిధ శాఖల సమన్వయంతో సాగునీటి సంఘాలు, గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో కార్యక్రమం అమలు కావాలన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ విధానపరమైన అంశాలను పర్యవేక్షించాలని జిల్లా, క్షేత్రస్థాయిలో కలెక్టర్ సహా సర్పంచ్ అధ్యక్షతన పనులు చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలు దీనికి డ్రైవింగ్ ఫోర్సుగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5697 గ్రామాల్లో భూగర్భజలాల ఎద్దడి ఉన్నట్టు గుర్తించామని సీఎం చెప్పారు. అన్ని చెరువులూ నింపి భూగర్భ జల మట్టాన్ని కనీసం 1.5 మీటర్ల మేర పెంచటం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. నీటిని నిల్వ చేయాలి. పొదుపు చేయాలి. మైక్రో ఇరిగేషన్ అమలు చేయాలి. అదే విధంగా ప్రతి చుక్కను సమర్థంగా వినియోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

**అధికారులకు సీఎం దిశానిర్దేశం:**

ఉపగ్రహ చిత్రాల ఆధారంగా శాస్త్రీయంగా చెరువుల మ్యాపింగ్ చేయటంతో పాటు హైడ్రాలజీ మ్యాప్ ను కూడా విశ్లేషించి అనుసంధాన ప్రక్రియను చేపట్టాలన్నారు. సాగు నీటి సంఘాలు వాటర్ బడ్జెట్ ను తయారు చేయటంతో పాటు వాటర్ ఆడిట్ కూడా చేపట్టాలని ఆదేశించారు. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయాలి. పూడిక తీత పనులు చేపట్టాలని సీఎం చెప్పారు. గుర్రపు డెక్క తొలగించి చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలని సూచించారు. అప్పుడే ఎక్కువ నీటిని సంరక్షించుకోవచ్చు. ముంపును అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అవసరమైన మేరకు చెక్ డ్యాంలను రిపేర్లు చేయాలి. కొత్త స్ట్రక్చర్లు నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు.


భూగర్భ జలాలు మరీ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సాగునీటి సంఘాలకు ముఖ్యమంత్రి సూచించారు. అన్నమయ్య జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు జలధార స్ఫూర్తిగా వాగులు, వంకలు, ఇతర నీటి వనరుల్ని అనుసంధానించాలన్నారు. ఎక్కడికక్కడ జల సంరక్షణా చర్యలు చేపట్టి.. ప్రతీ నీటి చుక్కనూ ఒడిసి పట్టాలని సూచించారు. నీటి భద్రతపై 100 రోజుల కార్యాచరణను అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. గత పాలకులు ఈ సంరక్షణా చర్యల్ని పక్కన పడేశారని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. సాగునీటి సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ వందరోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని నిర్దేశించారు.

## బాబూ జగజ్జీవన్ రామ్.. ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మహా వ్యక్తి

-మొదటిపేజీ తరువాయి

ఉండవల్లి శ్రీదేవి, పిల్లిమాణిక్యాలరావు, బాలకోటయ్య తదితరులతో కలిసి బాబూ జగ్గజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. బాబూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోందని.. ఎస్సీల్లోని అన్ని కులాలకూ సమాన అవకాశాలు దక్కాలనే వర్గీకరణ చేశాం. ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ అందించిన సేవల్ని కొనియాడారు. దేశంలో వ్యవసాయాన్ని ఆధునీకరించారు. పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ లాంటి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన మహనీయుడని పేర్కొన్నారు. దళిత వర్గాలకు న్యాయం జరగాలన్నదే టీడీపీ విధానం, ఎస్సీల అభ్యున్నతి కోసం పనిచేసిన పార్టీ టీడీపీనే. ఉమ్మడి ఏపీలో జగజ్జీవన్ రామ్ రాష్ట్ర మంతటా పర్యటించారు. ఎన్టీఆర్‌తో జగజ్జీవన్ రామ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి ఆయనకు నివాళి అర్పించాం. ఎస్సీ వర్గీకరణతో అన్ని సామాజిక వర్గాలకూ న్యాయం చేశాం. ఎస్సీల్లోని అన్ని కులాలకూ సమ న్యాయం జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దళితుల సాధికారిత కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## కార్పొరేషన్లలో పెరుగుతున్న డివిజన్లు



విశాఖపట్టణం ఏపీలోని పలు కార్పొరేషన్లలో భారీగా వార్డులను పెంచుతూ కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఏపీలో అత్యధిక వార్డులు ఉన్న కార్పొరేషన్ గా మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ నిలిచింది. అక్కడ 98 నుంచి ఏకంగా 120 దాకా వార్డులు పెరిగాయి. ఆ తరువాత స్థానంలో విజయవాడ కార్పొరేషన్ ఉండబోతోంది. ఇక్కద 64 వార్డులు ఉండేవి, వాటిని 86 వార్డులుగా పెంచారు. ఇక మూడవ స్థానంలో గుంటూరు కార్పోరేషన్ ఉంది. ఇక్కడ 57 వార్డులు ఉంటే దానికి 76 వార్డులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఏపీలో ఉన్న 13 కార్పొరేషన్లలో వరస ప్రకారం చూస్తే పెరిగిన వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరులో 54 వార్డులు ఉంటే అవి కాస్తా 72 వార్డులు అవుతున్నాయి. కర్నూల్ కార్పోరేషన్ కి 52 వార్డులు ఉంట్టే 68 వార్డులుగా పెరుగుతున్నాయి. తిరుపతికి 50 వార్డులు ఉంటే 66 వార్డులుగా మారుతున్నాయి. కడపకు 50 వార్డులు ఉంటే అవి 66కి చేరుకున్నాయి. ఏలూరుకి 50 వార్డులు ఉంటే 62 వార్డులుగా చేశారు. అనంతపురం కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 62గా చేశారు. ఒంగోలుకి 50 వార్డులు ఉంటే 62గా, విజయనగరంలో 50 వార్డులు ఉంటే 62గా చేశారు. చిత్తూరు కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 60గా మచిలీపట్నానికి 50 వార్డులు ఉంటే 60 గా పెంచారు. ఇలా చూసుకుంటే మొత్తం పెరిగిన వార్డులు రాష్ట్రవ్యాప్తంగా 197 గా ఉన్నాయి. దీంతో ఎంతో మంది ఆశావహులకు పోటీ చేసేందుకు అవకాశం లభిస్తోంది. కార్పోరేటర్ గా కీలకమైన పదవులలో వారు కూర్చునేందుకు మహత్తరమైన చాన్స్ గా ఇది ఉండబోతోంది. కేవలం కార్పోరేషన్లకే కాదు మునిసిపాలిటీలకు కూడా వార్డులను రాష్ట్రవ్యాప్తంగా పెంచుతున్నారు. దాంతో వందకు పైగా ఉన్న మునిసిపాలిటీలలో కూడా ఈ పెంపు వల్ల అంతకు నాలుగైదింతలు అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు మొత్తం మీద చూస్తే కనుక ప్రస్తుతం పట్టణ స్థానిక సంస్థలలో ఇప్పటిదాకా ఉన్న ప్రజా ప్రతినిధులకు తోడుగా మరో ఇరవై నుంచి పాతిక శాతం అదనంగా చేరుతారు అని అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. ఎంతో మంది స్థానిక ఎన్నికల్లో పోటీకి తయారుగా ఉన్నారు. ఇపుడు వీరంతా పోటీకి బంగారు అవకాశం లభిస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రాజకీయ ఆశావహులలో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతోంది.

## ఘనంగా డాక్టర్ బాబు జగజీవనరామ్ జయంతి వేడుకలు

**సామాజిక న్యాయం సమానత్వం కోసం కృషిచేసిన గోప్ప నాయకుడు**

**పూల మాలలు వేసి నివాళలు అర్పించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యూలు బోదనం బాలనాగన్న**



**బనగానపల్లె (నంద్యాల) ప్రజా జ్యోతి ప్రతినిది** స్వాతంత్ర సమర యెదుడు గోప్ప సంఘ కర్తా వెనుక బడిన వర్గాల నుంచ్చి వచ్చి బారత పార్లమెంట్టులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండ ఉప ప్రదానిగా రక్షణ మంత్రిగా కూడ దేశానికి సేవలు అందించిన బారతదేశ ఉప ప్రదాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118 వ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి నంద్యాల శాసన సభ్యులు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గన్యా సోషల్ వెల్పేర్ డి డి శ్రీమతి చింతామణి అడిషనల్ ఎస్పీ జిల్లా మున్సిపల్ శాఖ కమిషనర్ డివిఎంసి మెంబర్లు హాస్టళ్ల వార్డెన్ల ప్రజా సంఘాల నాయకులు పాల్గోన్నారు

## బండలాగుడులో మొదటి బహుమతి



**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 5.** చెన్నూరు కు చెందిన గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి ఎద్దుల బీమా అర్జును అలంకాన్ పల్లి జాతర సందర్భంగా వద్ద జరిగిన బండలాగుడు పోటీలలో మొదటి బహుమతి35000.00 సాధించాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎద్దులు పోటీలలో పాల్గొనక చెన్నూరు కి చెందిన భీమార్జునులు పోటీల్లో ప్రథమ బహుమతి పొందడం వల్ల చెన్నూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు . గతంలో అనేక పోటీలలో ప్రథమ బహుమతి సాధించింది. గుమ్మల శివారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్య పీఠానికి పల్లకి సమర్పించిన దివిలి వీరబ్రహ్మం.

**గంగంపాలెంలో ఘనంగా పల్లకి ఊరేగింపు.**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ : 05** గంగంపాలెం వాస్తవ్యులు దివిలి వీరబ్రహ్మం తన స్వహస్తములతో దేవుని ఊరేగింపు పల్లకిని తయారుచేసి సూర్య పీఠమునకు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మహిళా భక్తులు పల్లకీని గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా సూర్య పీఠం ట్రస్టు తరపున వీరబ్రహ్మమును సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు మరియు సూర్య పీఠం స్థలదాత అక్షింతల రాజా ట్రస్ట్ సభ్యులు దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ దివిలి వీరబ్రహ్మం గంగంపాలెంలో హిందూ ధర్మా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని, చిన్ననాటి నుంచి అనేక ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామంలో సత్సంగాలు జరగడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి చక్కరావు,కొరిపిల్లి అప్పలస్వామి,పిల్లంగోరు పాపారావు,ద్వారంపూడి వీరమాంబ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల ఏకాంత సేవ.

**ప్రశాంతంగా ముగిసిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు.**



**ముత్తుకూరు, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం గ్రామంలోని సీతా సమేత కోదండ రామస్వామి దేవస్థానంలో మార్చి నెల 27వ తేదీన ప్రారంభమైన శ్రీరామనవమి బ్రహ్మోత్స వాలు దిగ్విజయంగా ముగిసివి. తెలుగు బేరి వైశ్య భక్త బృందం ఈ కార్యక్రమాలను నిర్వహించింది. చివరి రోజు ఆదివారం సీతారాములు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ప్రశాంత వాతావరణంలో కోలాహాలం మధ్య సీతారాముల ఏకాంత సేవ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో ఘనంగా చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సేవను తిలకించినారు. ఆలయ పాలక మండలి చైర్మన్ యేకొల్లు మరళీ బాబు తో పాటు ధర్మకర్తలు మరియు కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని దగ్గరుండి జరిపించారు. విశేష పుష్పాలంకరణతో వేదమంత్రాలు మధ్య జరిగిన ఏకాంత సేవ కార్యక్రమానికి ఉభయకర్తలగా గాలి బాలయ్య శెట్టి, పాపుదేశు చంద్రశేఖర్ శెట్టి (యూఎస్ఏ) గాలి వెంకటసుబ్బయ్య శెట్టి, గాలి రాజశేఖర్ శెట్టి అండ్ బ్రదర్స్, గాలి నాగరాజులు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై ఏకాంత సేవలో భాగస్వామ్యం వహించి సీతారాములను దర్శనం చేసుకున్నారు. స్థానిక భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల భక్తులు కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి విచ్చేశారు. కార్యక్రమం ముగింపు అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ జరిగింది. తొమ్మిది రోజులపాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాలు నిర్వహించడంలో సహకరించిన గ్రామస్తులకు ఆలయ పాలకమండలి కృతజ్ఞతలు తెలియజేసింది. ఆలయ అర్చకులు కారంచేటి రామనాథ శర్మ పూజ కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మన ఏకైక రాజధాని



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 05** గడప ముందు రంగురంగుల ముగ్గులతో ఆత్మగౌరవాన్ని వ్యక్తం చేయమని మన ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం, మన ప్రియతమ శాసనసభ్యులు గౌరవ శ్రీ మామిడి గోవిందరావు (ఎంజీఆర్) గారి పిలుపుమేరకు ఈరోజు అనగా ( 5.4.2026) ఆదివారం నాడు...పాతపట్నం నియోజకవర్గం, మెలియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక రాజా వీధిలో అనపాన. రాజశేఖర్ రెడ్డి ఇంటి వద్ద అమరావతిని మన ఏకైక రాజధానిగా చట్టబద్ధంగా బిల్లును అమలు చేసిన శుభ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగులతో ముగ్గులు వేసి హర్షం వ్యక్తం చేస్తూ మన ఏకైక రాజధాని అమరావతి జై అమరావతి జై జై అమరావతి అని నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి అనపాన. రాజశేఖర్ రెడ్డి, మేలియా పుట్టి నీటి సంఘం అధ్యక్షురాలు అనపాన రాజరత్నం, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం.........

**శ్రీ భారతీ విద్యామందిరం పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ .........**



**చాగలమర్రి, ఏప్రిల్ 05( ప్రజాజ్యోతి న్యూస్) ;** విద్యార్థుల మెరుగైన ఫలితాలకు తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని శ్రీ భారతి విద్యామందిరం పాఠశాల అధ్యక్షుడు మదళ్ళపల్లె సత్యనారాయణ తెలిపారు. చాగలమర్రిలో శనివారం పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులకు విద్యార్థుల హాజరు శాతం, గ్రేడింగ్‌లను వివరించారు. తల్లిదండ్రులు హాజరు కావడం వల్ల పిల్లల మానిటరింగ్ పెరిగి మంచి ఫలితాలు సాధించవచ్చని ఆచార్యులు తెలియజేశారు. విద్యార్థుల కళా నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు మదళ్ళపల్లె సత్యనారాయణ మేడా ప్రభాకర్ చెంచు సుబ్బారావు గుప్త , పాఠశాల సహా కార్యదర్శి సుంకు రాజేష్ పాఠశాల సభ్యులు వందవాసి మల్లిఖార్జున వల్లంకొండు సాయి సుదర్శన్ రావు సమితి కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆళ్లగడ్డ కమిటీ నెంబర్ చంద్రశేఖరయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం....!



**హొళగుంద, ఏప్రిల్ 5,ప్రజా జ్యోతి న్యూస్ –** బాబు జగజీవన్ రామ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని దళిత నాయకులు,తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శేషగిరి,దళిత నాయకులు చలపతి, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చిన్నహ్యాట నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం బాలాజీ పెట్రోల్ బ్యాంకులో బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, బిసి నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అంబాపురం శ్రీ అభయాంజనేయ స్వామి వైభవంగా శనివారం పూజలు...................






**చాగలమర్రి , ఏప్రిల్ 05 ( ప్రజాజ్యోతి న్యూస్ );** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం అంబాపురం గ్రామంలో ( మూడురాళ్ళపల్లె గ్రామం వెళ్ళే దారిలో ) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రతి శనివారం వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచారి తెలిపారు. పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో గణపతి పూజ నిర్వహించారు. ప్రతి శనివారం దాదాపుగా 500 మంది నుంచి 1000 మందికి పైగా రాత్రి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భజన బృందంతో ప్రతి శనివారం భజన కార్యక్రమం చేస్తున్నారు. పూజకు ఉభయదారులుగా భోగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధర్మపత్ని స్వప్న ప్రియాంక కుటుంబసభ్యులు పాల్గొన్నారు. రాత్రి దాదాపుగా 2000 మందికిపైగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ పెద్దలు యం.సి నరసింహారెడ్డి చేతుల మీదుగా శాలువ కప్పి ఉభయదారులుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో దీపాలు వెలిగించి టిడిపి నాయకుల సంబరాలు.........



**చాగలమర్రి , ఏప్రిల్ 05( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ, రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆళ్లగడ్డ యం.ఎల్.ఎ భూమా అఖిలప్రియ ఆదేశాలతో శనివారం చాగలమర్రిలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ఆధ్వర్యంలో “జై అమరావతి” అంటూ దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సల్లా నాగరాజు మాట్లాడుతూ అమరావతిని పూర్తిస్థాయి రాజధానిగా ఖరారు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీతో పాటు, కేంద్రంలోని ఉభయ సభలలో పునర్విభజన చట్ట సవరణ చేయడం రాష్ట్ర భవిష్యత్తుకు శుభసూచకమని ఆయన తెలిపారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడంలో విశేష కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన అమరావతి అన్నదాతలకు చాగలమర్రి మండల టిడిపి నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు టైలర్ భాష కరిముల్లా బషీర్ కసినేని ఓబులేసు కలాంబిడి బషీర్, మార్కెట్ జిలాన్ మహబూబ్ బాషా మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## హేచ్ పి వి వ్యాక్సిన్ పోస్టర్లను ఆవిష్కరించిన వాసగిరి మణికంఠ

**అల్లు అర్జున్ అభిమానుల సామాజిక సేవ...**




**గుంతకల్లు ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హేచ్ పి వి వ్యాక్సిన్ (హ్యూమన్ పాపిల్లోమావైరస్) టీకా వేయడంపై అవగాహన కల్పిస్తూ అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ తన నివాసంలో హేచ్ పి వి వ్యాక్సిన్ ఉపయోగం తెలుపుతూ రూపొందించిన అవగాహన పోస్టర్లను అల్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ అభిమానులు వాసగిరి మణికంఠ కు మొక్కను బహుకరించి శాలువాతో సత్కరించారు. అనంతరం వాసగిరి మణికంఠ మాట్లాడుతూ...14 ఏళ్లు నిండిన బాలికలు హేచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా వారికి గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని భావి భారత మహిళల కోసం ఉప యోగపడే ఇలాంటి మంచి కార్యక్రమానికి ప్రచారం కల్పి స్తున్న అల్లుఅర్జున్ కు మరియు వారి అభిమాను లకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ముమ్మందు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్య క్రమంలో అల్లుఅర్జున్ ఫాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం జిల్లా ఉపాధ్య క్షుడు రవి కుమార్ మరియు జిల్లా సెక్రెటరీ నాసిర్ అల్లు అర్జున్ అభిమాన సంఘం నాయకులు వెంకీ, హరీష్, మురళి, జాన్, భీమా, నిఖిల్, రూపేష్, షరీఫ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతకు పాటుపడ్డ మహనీయుల జయంతోత్సవాల ఏర్పాట్లు అధికారులు విస్మరించడం కడుశోచనీయం



**గుంతకల్లు ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** అట్టడుగు వర్గాల అభ్యున్నతకు పాటుపడ్డ మహనీయుల జయం తోత్సవాల ఏర్పాట్లు అధికారులు విస్మరించడం కడుశోచనీయం గుంతకల్లు రెవిన్యూ డివిజన ల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరి ప్రసాద్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలోఉన్న ట్రావెల్స్ బంగ్లా దగ్గర ఉన్నటువంటి బాబు జగ్జీవన్ రామ్ జయం తోత్సవంలో పాల్గొన్న గుంతకల్లు రెవిన్యూ డివిజన ల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మహనీమ హనీ యుల జయంతోత్సవాల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు మరియు స్వచ్ఛంద సేవ సంస్థలు మేధా వర్గానికి చెందినటు వంటి సభ్యులు మహనీయుల జయంతో ఉత్సవాల సంద ర్భంగా పట్టణంలో వెలిసిన విగ్రహాలు వద్ద స్మరించుకోవ డానికి పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుందని అలాంటి సందర్భంలో ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని విగ్రహాల వద్ద షామియాలు ఏర్పాటు మంచినీటి సౌకర్యం మరియు మెడికల్ క్యాంపులు లేకపోవ డం కడు శోచనీయమని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటి గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ మెంబర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతున్న తరుణంలో వడదెబ్బ వల్ల సీనియర్ సిటి జన్స్ ఆరోగ్యాలకు ముప్పు వాటిల్లేఅవకాశం ఉందని దీనిని విస్మరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. ఈనెల 11వ తేదీన జ్యోతిరావు పూలే జయంతో ఉత్సవాలు అలాగే ఈనెల 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినికి దృష్టిలో ఉంచుకొని సమాజ సేవకై వారు చేసిన త్యాగాలు ను గుర్తిస్తూ సగర్వంగా ఏర్పాట్లు చేయాలని హరి ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేయడం జరిగింది.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతికి హాజరుకాని అనంతపురం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి

**దళిత నాయకుడు జయంతిలో వైసిపి నాయకుడు అలుక**



**గుంతకల్లు ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా దగ్గర ఉన్న విగ్రహం వద్ద వైసీపీ నాయకులు జయంతి ఉత్సవానికి అతి తక్కువ మందితో హాజరయ్యారు. ఈ మహనీయుని జయంతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి హాజరు కాకపోవడంతో కొంతమంది ప్రజలు నైరుతి రెడ్డి వైసిపి ఏ కార్యక్రమం తలపెట్టిన నైరుతి రెడ్డి మరియు వైసీపీ నాయకులు వందల సంఖ్యలో పాల్గొంటా రు. బాబు జగ్జీవన్ రావ్ దళిత నాయకుడి అనే ఉద్దేశంతో వైసిపి నాయకులు ఈ అతి తక్కువ నాయకులు పాల్గొనడంతో ఈ కార్యక్రమానికి నైరుతి రెడ్డి పాల్గొనలేదని వైసిపి నాయకులు, కార్యకర్తలు చెప్పుకొచ్చారు. దళిత నాయకుడికి జయంతిలో వైసిపి అలకలు బహిరంగంగా బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండిఆర్ ఖలీల్ బాబు జగ్జీవన్ రామ్ జయంతికి సభ అధ్యక్షతగా వహించారు. ఈయన పార్టీల కొంతమందికి మాత్రమే జయంతి గురించి సమాచారం ఇచ్చి ట్రావెల్స్ బంగ్లా వద్ద ఉన్న జగ్జీవన్ రావ్ విగ్రహం దగ్గరకు రావాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొంతమంది వైసీపీ నాయకులు కార్యకర్త లు తమకు జయంతి విషయం చెప్పలేదని అలిగి కొంతమంది విగ్రహం వద్దకు 20 మంది మాత్రమే హాజరవ్వ డంతో చుట్టూ ప్రక్కల ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేశారు. వైసీపీ తలపెట్టి న ప్రతి ప్రోగ్రాం కి వందల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, ప్రజలు కలిసేవా రు. ఒక దళిత నాయకుడి జయంతి అతి తక్కువ మంది తో కలవడంతో దళిత నాయకుల పై వివక్ష చూపుతున్నారా? అని స్థానిక ప్రజలు గుసగుసలాడారు. అంతేకాకుండా ఈ కార్యక్రమా నికి వచ్చిన వైసీపీ 20 మంది వారిలో సభకు పరిచయం చేయలేదని మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదని స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ సుమో భాష వివాదాం చేశాడు. సభలో మాజీ ఉప ప్రధాని, దళిత బాంధవుడు బాబు జగ్జీవన్ రామ్ మహనీయుడు గురించి మాట్లాడడానికి తన కు అవకాశం ఇవ్వలేదని పట్టణ అధ్యక్షుడు ఎం డి ఆర్ ఖలీల్ నన్ను ఆహ్వానించ లేదని నా వార్డులో ఈ మహనీయుని జయంతి జరుగుతున్నా కూడా ప్రోటోకాల్ ప్రకారం నన్ను పిలవలేదని నేను ఈ వార్డు మాజీ కౌన్సిలర్ నీ తెలియజే శారు. ఈ మహనీయుడు గురించి ప్రజలకు తెలియజే యడానికి నాకు అవకాశం!ఇవ్వకపో వడం చాలా బాధగా ఉందని గత సంవత్స రం కూడా ఇతని వల్ల ఇలాగే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో వైసిపి గుంతకల్లు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయి పోగు వీరేష్ బాబు, వైసీపీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంగే నరేష్ పట్టణంలోని వివిధ వార్డులో ఉన్న వైసిపి నాయకులకు కార్యకర్తలకు సమాచారం ఇవ్వలేదని వైసిపి ఎస్సీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు కొంతమంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా అధ్యక్షుడు ఎం డి ఆర్ ఖలీల్, జన్నే మస్తాన్, సురేంద్ర, వీరస్వామి, మోపురి రాజశేఖర్, నరేష్, అడవి రాముడు,స్టాలిన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రేడు భవిష్య స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు.

**సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు.**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్:: 05** తొర్రేడు భవిష్య స్కూల్ వార్షికోత్స వంలో పాల్గొన్న కంబాల, తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం తొర్రేడు గ్రామంలో శనివారం రాత్రి జరిగిన భవిష్య స్కూల్ 3వ వార్షికోత్సవ వేడుకలకు, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులు, విద్యార్థి దశ నుంచి ఎటువంటి అలవాట్లు అవలంబించుకోవలి, ఉన్నత స్థాయికి ఎలా ఎదగాలి మన దేశ అభివృద్ధికి ఎలా కృషి చేయాలి, తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల తిలగించారు. భరతనాట్యం డాన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి 5000 రూపాయలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంబాల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష్మి గణపతి హోమం.

**సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహణ.**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్:: 05** కంబాల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష్మి గణపతి హోమం. సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులచే అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ గారు లక్ష్మీ గణపతి హోమాన్ని, ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కంబాల శ్రీనివాసరావు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, రామసేన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు.



**బనగానపల్లె ఎప్రిల్ = 5 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాలల్లో గ్రామాలల్లో ఈస్టర్ పండుగ. క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన మరియు ముఖ్యమైన పండుగ. ఏసుక్రీస్తు సిలువ మరణం తర్వాత మూడవ రోజున పునరుత్థానుడు (తిరిగి లేవడం) అయిన రోజుగా దీనిని జరుపుకుంటారు. ఇది ఆశ, నూతన జీవం, మరియు మరణంపై విజయాన్ని సూచిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. మంచి విశ్వాసంతో దేవున్ని ఆరాధించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు అలాగే ఆటలు పోటీలు నిర్వహించారు వాక్యపదేశకులు. హరివరం పాస్టేట్ రెవరెండ్ పాస్టర్ స్వర్ణ ప్రభాకర్ మరియు గురులమ్మ. సంఘపెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**- పాస్టర్ ఎజ్రాశాస్త్రి**



**(జీలుగుమిల్లి/ ప్రజాజ్యోతి)** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలోని 'గ్రేస్ మందిర్' లో ఈస్టర్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మందిర వ్యవస్థాపక దైవజను లు పాస్టర్ ఎజ్రాశాస్త్రి, సిస్టర్ నిర్మలశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలలో వందలాది మంది భక్తులు పాల్గొని, పునరుత్థానుడైన యేసుక్రీస్తును భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎజ్రాశాస్త్రి భక్తులకు దేవుని వాక్య సందేశాన్ని అందిస్తూ... లోకరక్షకుడైన యేసుక్రీస్తు మానవాళి పాప పరిహారార్థం సిలువపై తన ప్రాణాన్ని త్యాగం చేసి మరణాన్ని గెలిచిన మహోన్నతుడు అని మూడవ రోజున మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజే ఈ 'ఈస్టర్' అని తెలిపారు."యేసు పునరుత్థానం అనేది క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభం. ఆయన మరణాన్ని గెలిచి తిరిగి లేవడం ద్వారా సమస్త మానవాళికి నిత్యజీవాన్ని, రక్షణను అనుగ్రహించారు. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, దేవుడు మానవులపై చూపిన అపరిమితమైన ప్రేమకు నిదర్శనం." అని ఆయన పేర్కొన్నారు.?గత 40 రోజులుగా భక్తిశ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు చేసిన భక్తుల కొరకు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం యేసుక్రీస్తు చరిత్రను, ఆయన చేసిన అద్భుతాలను, చూపిన క్షమాగుణాన్ని భక్తులకు వివరించారు. అనంతరం సిస్టర్ నిర్మలశాస్త్రి దేవుని మహిమపరిచే ఆధ్యాత్మిక గీతాలను ఆలపించి, ఆరాధనలో సంఘాన్ని నడిపించారు. ఆమె పాడిన పాటలు భక్తులలో ఎంతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. భక్తులందరూ ఏకమనస్సుతో దేవుణ్ణి స్తుతించారు. ఈ వేడుకల్లో భాగంగా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, ఆశీర్వాద కార్యక్రమాలు, వచ్చిన వారందరికీ భోజన ఏర్పాట్లు చెయ్యడం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇశ్రాయిల్, దానియేలు నాగరాజు బుజ్జి, వెంకట్రావు, అశోక్, గంగాధర్, తిరుపతిరావు లతో పాటు సంఘ పెద్దలు, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వందలాది మంది విశ్వాసులు పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## నరసాపురం నుండి తిరువణ్ణామలై, బెంగళూరు రైలు సేవలకు రెండునెలల పొడిగింపు.

**కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ జోక్యంతో కొనసాగింపు.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 5.** నర్సాపురం నుంచి తిరువణ్ణామలై (అరుణాచలం), బెంగళూరు (యస్ ఎమ్ వి బి ) వరకు నడుస్తున్న ప్రత్యేక రైలు సేవలను కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ జోక్యంతో వచ్చే వారం నుంచి మరో రెండు నెలల పాటు పొడిగించేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని డి అర్ యు సి సి సభ్యులు జక్కంపూడి కుమార్ తెలిపారు. నరసాపురం నుండి నడుస్తున్న ఈ రైళ్లు సర్వీస్ నిలిపివేస్తారన్న సమాచారాన్ని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ దృష్టికి తీసుకెళ్లామని. ప్రస్తుతం కేరళ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా బిజీగా ఉన్న కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెంటనే స్పందించి రైల్వే అధికారులతో చర్చించి ఈ సేవల కొనసాగింపుకు చర్యలు తీసుకున్నారని అయన తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి స్వయంగా ఫోన్ లో సమాచారం అందిస్తూ, వచ్చే వారం నుంచి ఈ రైళ్లు రెండు నెలల పాటు కొనసాగుతాయని, వీటిని శాశ్వతంగా నడిపించే దిశగా కృషి చేస్తామని తెలిపారన్నారు. నర్సాపురం ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి రైల్వే సౌకర్యం, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని జక్కంపూడి కుమార్ పేర్కొన్నారు.

## నాగవంశీయుల హక్కులను కాపాడటంలో కార్పొరేషన్ ముందుంటుంది

**- చట్టపరమైన మార్గంలో సమస్యను పరిష్కరిస్తాం**

**- భూ వివాదం పై నాగవంశీయుల తరపున నిలబడిన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**

**- బాధితుల ఆవేదన మేరకు శాఖ పరిశీలన చేసిన రమణారావు**





**భీమిలి , ప్రజాజ్యోతి న్యూస్ :**భీమిలి మండలం, అప్పికొండ వీధిలో ఒక ముఖ్యమైన భూవివాదంపై నాగవంశీయుల తరపున స్పందన వ్యక్తమైంది. తరతరాలుగా తమ ఆధీనంలో ఉన్న సుమారు 2 ఎకరాల (దాదాపు 9680 చదరపు గజాలు) స్థలాన్ని ఇటీవల నగ్రా సుగుణేశ్వరి మరియు కల్లాటి రవి కిరణ్ అనే వ్యక్తులు తమదిగా పేర్కొంటూ, స్థానిక కోర్టు నుంచి నోటీసులు జారీ చేయించడం గమనార్హం. ఈ పరిణామాల నేపథ్యంలో, స్థానిక నాగవంశీయుల విజ్ఞప్తి మేరకు నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు డైరెక్టర్లు మొకర ఆదిబాబు, గాడు సన్యాసినాయుడు, అప్పికొండ అనంత కుమార్, రమణా తో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ఈ భూవివాదంపై న్యాయం సాధించేందుకు హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. స్థానికులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. అలాగే, ప్రభుత్వ పరంగా కూడా మీకు అండగా ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నాగవంశీయుల హక్కులను కాపాడటంలో కార్పొరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, చట్టపరమైన మార్గంలో సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## దర్భగూడెంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**తమ్మన సాంబశివరావు టీడీపీ గ్రామ అధ్యక్షుడు,**

**ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్,**

**కలపాల రాము అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు,**

**అల్లే సూర్యప్రకాశ్ ఉపాధ్యక్షుడు ,**



**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)**ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డా. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగజ్జీవన్ రామ్:**

ఎమ్మెల్యే అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, భారతదేశ నిర్మాణంలో బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ప్రసంగంలోని

**సామాజిక న్యాయం:**

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమాన హక్కుల కోసం జగజ్జీవన్ రామ్ నిరంతరం పోరాడారని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

**పాలనా దక్షత:**

రక్షణ, వ్యవసాయం, కార్మిక శాఖల మంత్రిగా ఆయన దేశాభివృద్ధికి వేసిన పునాదులు నేటికీ ఆదర్శనీయమని తెలిపారు. ఆయన దూరదృష్టి వల్లే అనేక సంక్షేమ పథకాలు సాకారమయ్యాయని గుర్తుచేశారు.

**ప్రభుత్వ లక్ష్యం:**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా జగజ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగానే సామాజిక సమానత్వం, పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని వివరించారు.

**యువతకు పిలుపు:**

యువత ఆయన జీవితాన్ని ప్రేరణగా తీసుకుని విద్య, క్రమశిక్షణతో సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుంధతి సంక్షేమ సంఘం మరియు జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. కలపాల రాము అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, అల్లే సూర్యప్రకాశ్ ఉపాధ్యక్షుడు , కలపాల నరేష్ కార్యదర్శి, ఆదూరి రాంబాబు జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షుడు,అల్లే సూరి ఉపాధ్యక్షుడు, జాల రాజు కార్యదర్శి, తమ్మన సాంబశివరావు టీడీపీ గ్రామ అధ్యక్షుడు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్, కుమ్మరపల్లి ప్రకాశం, దాసరి కన్నయ్య, దాసరి భద్రయ్య తదితరులు. ఈ వేడుకల్లో గ్రామస్థులు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం ముగిసింది.

## ప్రభుత్వ హాస్పిటల్ కు వీలు చైర్లు అందజేసిన బిజినవేముల బత్తుల పోలీస్ బ్రదర్స్..



**బనగానపల్లె (కోవెలకుంట్ల)ఎప్రిల్ = 5 ప్రజా జ్యోతి ప్రతినిది** కోయిలకుంట్ల ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగుల అవసరాలు ను గమనించి, దృష్టిలో పెట్టుకొని, పేద ప్రజలు పడే ఇబ్బందులును తెలుసుకొని ఈరోజు కోయిలకుంట్ల మండలం బిజినవేముల గ్రామం బత్తుల ఓబులేసు ఎ యస్ ఐ పోలీస్ సోదరులు ద్రుష్టి కి రాగ 3 వీల్ చైర్లు (20000) రూపాయలు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా బత్తుల ఓబులేసు ఎయస్ ఐ సోదరులు స్పందించి మాట్లాడుతూ, కోయిలకుంట్ల మండల కేంద్రం లో విద్య వైద్య రంగాల్లో బాధ పడుతున్న వారికీ మా బత్తుల ఓబులేసు కుటుంబం ఎప్పటికి అందుబాటులో ఉండి పేద ప్రజలు కు సహాయం చేయడానికి ఎల్లపుడు ముందుంటామని వారు అన్నారు. ఈరోజుల్లో ఒక మనిషి బ్రతకాలంటే విద్య మరియు వైద్యం తప్పనిసరిగా ఉండాలి. అలాంటి పరిస్థిలో మా బత్తుల కుటుంబం మా తల్లి తండ్రుల జ్ఞాపకార్థం తో ఎల్లప్పుడూ మేము అన్ని విధాలా సహాయ సహాకారాలు అందించడానికి ముందుంటామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కోయిలకుంట్ల ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి,యస్ ఐ మల్లికార్జున రెడ్డి,హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబెర్ పేరా శ్రీధర్ రెడ్డి, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు ఎమ్ సుధాకర్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు,సీనియర్ న్యాయవాది వడ్డే ఆంజనేయులు, టీడీపీ టౌన్ అధ్యక్షులు కరిమద్దుల మురళి,ప్రజా సంఘాల నాయకులు రఘు, నరేష్, ఖాదర్, శేఖర్ మరియు హాస్పిటల్ సిబ్బంది ఎం హుస్సేన్ వలి,

# ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈ గోవింద్ గౌడ్**

**హొళగుంద, ఏప్రిల్ 5,ప్రజా జ్యోతి న్యూస్** భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు హొళగుంద మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు . మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు బాబుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద్ గౌడ్, దళిత సీనియర్ నాయకులు చిదానంద, ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు పంచగుండిగ వెంకటేష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కెంచప్ప, దళిత యువ నాయకుడు మల్లయ్య, సీనియర్ జర్నలిస్ట్ అమీర్ సాబ్, మైనారిటీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్, ఏపీడిఎస్ మండల అధ్యక్షుడు మల్లేష్, ఇంగళ్దహళ్ దళిత సీనియర్ నాయకులు మల్లికార్జున, దళిత సీనియర్ నాయకులు బసప్ప, బేడ బుడగజంగం సీనియర్ నాయకులు రామాంజనేయులు, కోగీలతోట మాజీ సర్పంచ్ గోవర్ధన్, ఎం ఎస్ పి జిల్లా నాయకులు పకీరప్ప, మరియు దళిత నాయకులు మంగన్న ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు నాగరకన్వి వెంకటేష్, తదితరులు పాల్గొని బాబుజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాబు జగజీవన్ రామ్ గారు భారతదేశ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. దేశం ఆహార సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన హరిత విప్లవానికి నాంది పలికి ప్రతి పేదవాడి కడుపు నింపిన మహోన్నత వ్యక్తి అని గుర్తుచేశారు. అలాగే 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన కనబరిచిన ధైర్యసాహసాలు, దేశం సాధించిన విజయం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాలకు ఆత్మగౌరవం కల్పించడమే కాకుండా, వారు రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి ఆయన వేసిన బాటలు నేటికీ ఆదర్శప్రాయమని ఉద్ఘాటించారు. కుల వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, బాబుజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని నాయకులు పిలుపునిచ్చారు. అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన సుదీర్ఘ పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, హొళగుంద మండలంలోని ప్రతి కార్యకర్త ఆయన ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని కోరారు కార్యక్రమం అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ



ఈనెల ఏప్రిల్ 14వ తారీకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హొళగుంద మండలంలో భారీ ర్యాలీ, రక్తదాన శిబిరం మరియు వ్యాసరచన పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి దళిత సహోదరులు, బహుజనవాదులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మిసాయిబేష్ కొలిమి ముత్తయ్య దళిత బహుజన యువ నాయకుడు హెచ్ మల్లయ్య తిమ్మప్ప, బడజంగల ఖాసీ కొమ్ము రమేష్ రాళ్లుకొట్టే నాగరాజు ఉలుగప్ప కొలిమి గాదిలింగ, కొగిళతోట బసవరాజు కల్లప్ప రాజు వరాలనగేష్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా కుటుంబం పేద ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలపై విమర్శలు చేస్తే సహించేది లేదు...వైసీపీ



**బనగానపల్లె (నంద్యాల)ఏప్రిల్ 5ఃప్రజా జ్యోతి ప్రతినిధి** చేతనైతే నష్యం సహకార్ పేరుతో మీరు కూడా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయండి.. నెలకు83 రూపాయిల కే రెండు ఎకరాల స్థలం టిడిపి కార్యాలయానికి కేటాయింపుపై నంద్యాలలో భారీ విమర్శలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం.. నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డులో టీడీపీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించడంపై రాజకీయ దుమారం రేగుతోంది. రైతుల కోసం కేటాయించిన భూమిని నామమాత్రపు ధరకే లీజుకు తీసుకోవడంపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. శిల్పా కుటుంబంపై టీడీపీ నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలను తీవ్రంగా ఖండిస్తూ, అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. నంద్యాల వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ విభాగం కార్యకార్యదర్శి రత్నబాబు చౌదరి, వైసీపీ నేతలు జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, , నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివయ్య,జిల్లా కార్యదర్శి దేవనగర్ బాష,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది.

**ఈ సందర్భంగా వారు టీడీపీ తీరుపై నిప్పులు చెరిగారు.**

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని, శిల్పా సేవా కార్యక్రమాలను విమర్శిస్తే, కించపరిస్తే సహించేది లేదని, మార్కెట్ యార్డు చైర్మన్ కు శిల్పా కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదని హెచ్చరించారు. శిల్పా సహకార్ ద్వారా నిత్యావసరాలపై 10% డిస్కౌంట్ ఇస్తుంటే, దానిపై విమర్శలు చేయడం సిగ్గుచేటని.. అంతకంటే ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చే దమ్ము టీడీపీ నేతలకు ఉందా అని ప్రశ్నించారు. నూనెపల్లె మార్కెట్ యార్డులో 2 ఎకరాల స్థలాన్ని, కేవలం ఏడాదికి 2 వేల రూపాయలకే 33 ఏళ్ల పాటు టీడీపీ కార్యాలయానికి లీజుకు ఇవ్వడం రైతులను వంచించడమేనని, ఇది భూదోపిడని వైసీపీ నేతలు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా రైతు భరోసా, పంట గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. నందమూరి నగర్ బ్రిడ్జి, ఉర్దూ కాలేజీ పనులను పూర్తి చేయలేకపోయారని, బొగ్గులైన్ వాసులకు గత ఎన్నికల్లో ఫేక్ పట్టాలిచ్చి మోసం చేశారని విమర్శించారు. “రైతుల భూములను పార్టీ ఆఫీసుల కోసం కేటాయించుకోవడం దారుణమని. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి చేసిన అభివృద్ధిపై మేము ఎక్కడైనా చర్చకు సిద్ధంఅని సవాల్ విసిరారు. శిల్పా మహిళా బ్యాంకు ద్వారా వేల మందికి లబ్ధి చేకూరుతుంటే, ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని. దమ్ముంటే వచ్చే రుణాల పంపిణీకి మీరే ముఖ్య అతిథులుగా వచ్చి వాస్తవాలు తెలుసుకోండన్నారు.”కేవలం దోచుకోవడమే లక్ష్యంగా కూటమి నాయకులు పనిచేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వైసీపీ నేతలు హెచ్చరించారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు







**సామాజిక విప్లవ కారుడు బాబు జగ్జీవన్ రామ్**

**జమ్మలమడుగు (ప్రజా జ్యోతి న్యూస్)** భారత మాజీ ఉపప్రధాని, నవభారత నిర్మాణ శిల్పి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఆదివారం జమ్మలమడుగు పట్టణంలో దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఘన నివాళులు పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి మాల ,మాదిగ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. భారతదేశ అభివృద్ధిలో, ముఖ్యంగా సామాజిక సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు.అణగారిన వర్గాల హక్కుల కోసం, వారి ఆర్థిక, సామాజిక ఎదుగుదల కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. దళిత నాయకుడు పాలాజీ వెంకటస్వామి మాట్లాడుతూ ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.భారత పార్లమెంటులో సుమారు 50 ఏళ్ల పాటు (1936 నుండి 1986 వరకు) సభ్యుడిగా ఉండి ప్రపంచ రికార్డు సృష్టించారు.హరిత విప్లవం: ఆయన వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే భారతదేశంలో ‘హరిత విప్లవం’ ఊపందుకుంది. దేశాన్ని ఆహార కొరత నుండి తప్పించి, స్వయంసమృద్ధి సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దళిత నాయకుడు పిచికె బాబు మాట్లాడుతూ ఆయన వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే భారతదేశంలో ‘హరిత విప్లవం’ ఊపందుకుంది. దేశాన్ని ఆహార కొరత నుండి తప్పించి, స్వయంసమృద్ధి సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1971లో భారత్–పాకిస్థాన్ యుద్ధం జరిగినప్పుడు ఆయనే రక్షణ మంత్రి. ఆ యుద్ధంలో భారత్ ఘనవిజయం సాధించి, బంగ్లాదేశ్ ఆవిర్భావానికి దారితీయడంలో ఆయన వ్యూహాలు ఎంతో తోడ్పడ్డాయి. కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన అనేక కార్మిక సంక్షేమ చట్టాలను ప్రవేశపెట్టి కార్మికుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దళిత సైమన్, నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్నయ్య, దళిత నాయకులు సాల్మన్, దేవదానం, పాలాజీ వెంకటస్వామి, మేకల పుట్టా రవి, కేవన్ రాజు, కైపు భాస్కర్, హరికృష్ణ, నాగరాజు ఓబులేసు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు: జిల్లా ఎస్పీ



**బాపట్ల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.ఏప్రిల్ 9న వేమూరు నియోజకవర్గంలో సీఎం పర్యటన నేపథ్యంలో భట్టిప్రోలు మండలంలోని వేమవరం, సురేపల్లి, కోనేటిపురం గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్, ప్రజా వేదిక, వీఐపీ మరియు సాధారణ వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఎస్పీ ఆదివారం పరిశీలించారు.వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ప్రధాన రహదారులతో అనుసంధానం బాగుండేలా ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. సభా ప్రాంగణం వద్ద భద్రతా పరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పరిశీలనలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, ఆర్డీఓ బి. శ్రీదేవి, ఆర్ అండ్ బి, ఈఈ నలిని, డీఈ రాజేష్, జిల్లా ఎస్బీ ఇన్స్పెక్టర్ నారాయణ, వేమూరు సీఐ ఆంజనేయులు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరావతి కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయం

కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** అమరావతి రాజధానికి చట్టబద్ధత లభించిన సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో అమరావతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కూటమి నేతలతో కలిసి తన కార్యాలయ ఆవరణలో రంగవల్లులు వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జై ఆంధ్రప్రదేశ్ జై అమరావతి నినాదాలతో హోరెత్తించారు. అమరావతి అభివృద్ధి ఎడతెరిపి లేకుండా కొనసాగాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో రాజధాని నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజధాని కోసం రైతులు, ప్రజలు, ఉద్యమకారులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

## ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్న క్రైస్తవులు



**బుట్టాయగూడెం ఏప్రియల్ 05 (ప్రజాజ్యోతి):–**ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఈస్టర్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవులు ఆదివారం తెల్లవారుజామున క్రైస్తవ సమాధుల తోటలోకి వెళ్లి తమ పితరులను తలచుకొని ప్రార్ధనలు చేశారు.అలాగే వివిధ చర్చ్ లలో ఈస్టర్ ఆరాధన కార్యక్రమం నిర్వహించి క్రైస్తవులు ప్రత్యేక పాటలు, ప్రార్ధనలు చేశారు.అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేసి సహపంక్తి భోజనాలు చేశారు.దీనిలో భాగంగా బుట్టాయగూడెం సెయింట్ మార్క్స లూథరన్ చర్చ్,ముప్పినవారిగూడెం ఆల్ సెయింట్స్ లూథరన్ చర్చ్ లలోని గురుమండల అధ్యక్షులు రెవయం ఎ ఆమెన్,మణికాంత్ లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా పాస్టర్ ఆమేన్ మాట్లాడుతూ సకల మానవాళిని రక్షించేందుకు ఏసుక్రీస్తు సిలువ మరణం పొంది,మూడవ దినమున తిరిగి మరణాన్ని జయించి లేచాడని దీనినే ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు పండుగగా జరుపుకుంటారని తెలిపారు.

## అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి దాడులు : చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి

**హనుమకొండ :** గజ్వేల్‌లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా సీనియర్ నేత చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది ప్రభుత్వ ఆస్తి, అలాంటి కార్యాలయంపై దాడి చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులనే ధ్వంసం చేసినట్లేనని పేర్కొన్నారు.తెలంగాణపర్యాటకం ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్న ట్లుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడి క్యాంపు కార్యాలయంపైనే ఇలాంటి దాడులు జరుగుతున్న పరిస్థితుల్లో సాధారణ ప్రజలకు భద్రత ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు శాంతి భద్రతలు కాపాడాల్సింది పోయి వారే దగ్గర ఉండి దాడిని ప్రోత్సహించడం అత్యంత గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్రైస్తవుల శాంతి బోధనలు సమాజానికి ఆవశ్యకం

**సమాజానికి క్రైస్తవులు మాదిరిగా ఉండాలి**
**సన్మార్గంలో నడిచి ఇతరులకు ఆదర్శం కావాలి**
**మేడువాయి సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్**
**ఎటపాక మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు**




**ఎటపాక, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**ప్రస్తుత కలుషిత సమాజంలో క్రైస్తవుల శాంతి బోధనలు అత్యంత అవసరమని, ప్రతి క్రైస్తవుడు యేసుక్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని మేడువాయి యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎటపాక మండల వ్యాప్తంగా ఈస్టర్ పండుగ వేడుకలను పాస్టర్ నవీన్ లాజరస్, హెప్సీబ లాజరస్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మేడువాయిలో జరిగిన ప్రత్యేక ప్రార్థన కూటములకు ముఖ్య అతిథిగా హాజరైన యోబు ఈస్టర్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ నవీన్ లాజరస్, యోబు మాట్లాడుతూ నేటి సమాజంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, ముఖ్యంగా యువత పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యేసుక్రీస్తు చూపిన త్యాగం, వినయం, ప్రేమ గుణాలను ప్రతి విశ్వాసి అలవర్చుకోవాలని సూచించారు."ఈర్ష్య, అసూయ, ద్వేషం, పగ వంటి దుర్గుణాలకు స్వస్తి పలికి ప్రేమ మార్గంలో పయనించాలి. మన ప్రవర్తన ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలి" అని పాస్టర్ నవీన్ లాజరస్ పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు ఈస్టర్ పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రార్థనల అనంతరం విశ్వాసులందరికీ సామూహిక భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తిమోతి, పీటర్, ఓబద్యా, గిద్యోను, మేరి, రాజు, జకరయ్య, డాక్టర్ ప్రమీలరాణి తదితరులు, పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

# గొప్ప దార్శనికుడు జగ్జీవన్ రామ్ ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

**ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్)** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, బీహార్ రాష్ట్రం నుండి నిమ్న జాతుల నుండి భారత పార్లమెంటులో 50 ఏళ్ల పాటు ఓటమి ఎరుగక మంత్రి పదవులు చేపట్టి దేశ సమగ్రతకు, జాతి సమైక్యతకు,దళిత జాతి అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసి విశిష్ట సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది, అజాతశత్రువు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ నేటి తరానికి గొప్ప దార్శినికుడని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం, జయంతి ఉత్సవ కోర్ కమిటి సభ్యులు ఎల్.ఐ.సి.పరిగెల భాస్కర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్ లు కొనియాడారు. ఆదివారం పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ బేడ,బుడగ జంగాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎర్రకోట సంకుల మహాలింగప్ప బుడగ జంగం అధ్యక్షతన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశంలో అణగారిన వర్గాలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ లు రెండు కళ్ళు లాంటివారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.1971 లో పాకిస్తాన్ తో యుద్ధం చేసి గెలుపు సాధించి పెట్టి తూర్పు పాకిస్తాన్ ప్రస్తుతం బాంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం సాధించిపెట్టి ప్రపంచంలోనే భారత దేశ గౌరవాన్ని కీర్తిని సంపాదించి పెట్టిన జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమును ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెంబర్: 153/2012 ఆమోదం మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో న్యూ మున్సిపల్ కార్యాలయం సమీపమున రిక్రియేషన్ క్లబ్ ఎదురుగా గల పార్క్ రోడ్డు డివైడర్ యందు నెలకొల్పాలని స్థానిక ఎమ్మెల్యే ను, అధికారులను కోరారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కు కేంద్ర ప్రభుత్వం తక్షణమే భారతరత్న బిరుదును ప్రకటన చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ లను బేడ, బుడగ జంగం నాయకులు పూల మాలలతో సన్మానించారు. సభలో దళిత కళాకారుడు కత్తి రంగన్న పాడిన పాటలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ




కమిటి వైస్ చైర్మన్ లు యం. సురేష్ వరప్రసాద్, మాల రాజా రమేష్,సభ్యులు ఎరుకల కృష్ణ,యస్.రాజు, గంజహళ్లి మహాదేవ్ మాదిగ, గుడికల్ స్వామిదాసు, ముగతి నరసన్న, రోజా ఆర్ట్స్ ఉసేని, సుమాల ఆంతోని, కనకవీడు రాజు,సపోగు తిమ్మన్న, సుమాల రాజు, అల్వాల నాగరాజు,కొటేకల్ చిన్నప్ప, ముగతి దేవపాల్, సోగనూరు రాముడు. గుడికల్ మాల ఆనంద్,ఎర్రకోట అరుణ్, పూలచింత నాగేష్, మచాపురం సత్యన్న, కంబలదిన్నె రాముడు, పెద్ద నేలటూరు మేకలన్న, దేవెబెట్ట హనుమంతు, కలుగొట్ల రంగన్న, ఎర్రకోట బుడగ జంగం మద్దిలేటి, బనవాసి జయపాల్, పొణకల దిన్నె లక్ష్మన్న, జగతాప్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబర్తి లో ఘనంగా ప్రారంభమైన పి.ఎం ఎస్సీ ,ఎస్టీ సూర్య ఘర్ యోజన ఉత్సవ్

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఎమ్మెల్యే కూన రవికుమార్
- దళిత సోదరుల ఇళ్లకు సోలార్ పవర్ ఏర్పాటు
- సూర్య ఘర్ యోజన పథకంతో విద్యుత్ బిల్లుల భారం నుండి ఉపశమనం
- ఎమ్మెల్యే రవికుమార్








**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్** :ఆముదాలవలస నియోజకవర్గంలో పొందూరు మండలంలో పెనుబర్తి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో "ప్రధానమంత్రి ఎస్సీ ,ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆముదాలవలస శాసనసభ్యులు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు వివిధ ప్రయోజనాలను వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం సాధనలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు ఈ ప్రత్యేక యోజన ప్రవేశపెట్టడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ యోజన ఏప్రిల్ 5 నుండి ఏప్రిల్ 14 వరకు నిర్వహించబడుతుందని, ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందిన విద్యుత్ వినియోగ దారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు..విద్యుత్ బిల్లుల బకాయిలతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు ఈ పథకం ద్వారా ప్రత్యేక రాయితీలు, సులభ వాయిదాల సదుపాయం కల్పించబడు తుందని, దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ విద్యుత్ ఆర్థిక భారంను తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూన వెంకట సత్యన్నారాయణ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మాజీ ఎ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ,గోరింట మాజీ సర్పంచ్ చీంతాడ వాసుదేవ రావు ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు,డిప్యూటీ ఎంపిడిఓ లు పొందూరు సింహాచలం, దుంపల అప్పన్న, తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల, సెక్రటరీ జనార్ధన,విద్యుత్ శాఖ ఎస్.ఈ,డి.ఈ, ఏ.ఈ సుధీర్ ,ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ వేడుకలు. క్రిష్టిపాడు

**దొర్నిపాడు. ప్రజాజ్యోతి మార్చి 05.( టి. అఖిల్ రిపోర్టర్ )** ఈస్టర్ పండుగ. క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన మరియు ముఖ్యమైన పండుగ. ఏసుక్రీస్తు సిలువ మరణం తర్వాత మూడవ రోజున పునరుత్థానుడు (తిరిగి లేవడం) అయిన రోజుగా దీనిని జరుపుకుంటారు. ఇది ఆశ, నూతన జీవం, మరియు మరణంపై విజయాన్ని సూచిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు, ఆరాధనలతో ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. మంచి విశ్వాసంతో దేవున్ని ఆరాధించి ఘనంగా వేడుకలు చేశారు. అలాగే ఆటలు పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వాక్యపదేశకులు. రెవరెండ్ పాస్టర్ స్వర్ణ ప్రభాకర్ మరియు గురులమ్మ. సంఘపెద్దలు పిల్లలు పాల్గొన్నారు.



## సర్పంచి సువర్ణరాజు సేవలు అభినందనీయం

: కిషన్ కుమార్

**ఈస్టర్ పురస్కరించుకొని జీవముగల దేవుని సంఘం చర్చి పాస్టర్ వై కిషన్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచి సువర్ణ రాజుకు ఘన సత్కారం**

**అభినందన సభలో గ్రామ సర్పంచి ఐదేళ్ల పాలనకు ప్రశంసలు**



**పోడూరు (ప్రజాజ్యోతి) ఏప్రిల్- 5 :** ఐదేళ్ల పాలనలో పోడూరు గ్రామాన్ని ప్రగతి పదంలో నడిపేందుకు ఆయన చేసిన సేవలు అభినందనీయమని పోడూరులోని జీవముగల దేవుని సంఘం పాస్టర్ యల్లమెల్లి కిషన్ కుమార్ ప్రశంసించారు. ఈస్టర్ పండుగ పురస్కరించుకొని సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజును సంఘ పెద్దలు విశ్వాసులు పూలమాలలో సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెట్టిబత్తుల సువర్ణరాజు మాట్లాడుతూ యుక్త వయస్సు నుండి వార్డ్ మెంబర్ గా, ఉపసర్పంచిగా, ఎంపీటీసీ సభ్యుడిగా, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా, సర్పంచిగా దేవుడు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించారు అన్నారు. ఆ పదవులను అంకితభావం, నిబద్ధత, జవాబుదారితనంతో భయంతో భక్తితో ప్రజా సమస్యల పరిష్కారంలో కృషి చేస్తూ వచ్చాను అన్నారు. అందువలననే అనేకసార్లు పోడూరు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధిగా అవకాశాన్నిస్తూ వచ్చారన్నారు. వారి నమ్మకానికి భంగం కలగకుండునట్లు నా వంతు కృషిని చేసేందుకు దేవుడు తన సహాయాన్ని అందించారన్నారు. పాస్టర్ కిషన్ కుమార్, విశ్వాసులు నాపై చూపిన అభిమానానికి కృతజ్ఞుడనని నా గురించి నా కుటుంబం గురించి ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెద్దలు తాడిపర్తి ఈశ్వరరావు, గంటా నాగరాజు, గంటా మోహన్, ఉమామహేశ్వరరావు, యల్లమెల్లి రాజేష్ విశ్వాసులు పాల్గొన్నారు.

## సమానత్వ సందేశాన్ని స్మరించిన వేడుకలు

**బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు**




**బాపట్ల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బాపట్లలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గ్లోరియా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజ్ డెబోరా, ఇతర అధికారులు కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలను స్మరించుకుంటూ మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా, కేంద్ర మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ముఖ్యంగా సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన దృఢ సంకల్పం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా ఆయన చూపిన మార్గంలోనే సాగుతున్నాయని, పేదల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేయడం ఆయనకు నిజమైన నివాళి అవుతుందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని మహనీయుడికి గౌరవాంజలి ఘటించారు.

## బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమం విజయవంతం



**కూనవరం, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశి క్షణ అభియాన్‌లో భాగంగా కూనవరం, వి.ఆర్.పురం మండలాల సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కూనవరం మండలం చూచిరేవులగూడెం గ్రామంలో మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్, ముత్యాల రాంబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కురస ఉమామహేశ్వరరావు హాజరై ప్రసంగించారు. వక్తలుగా జిల్లా ప్రశిక్షణ వర్గ ప్రముఖ్ పెనుమాక రవికుమార్, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి కుంజ సత్యనారాయణమ్మ (జిల్లా ప్రశిక్షణ సహ ప్రముఖ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి), గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల రామారావు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బూత్ మేనేజ్‌మెంట్, సోషల్ మీడియా వినియోగం, "మన్ కీ బాత్" వంటి అంశాలపై మండల కమిటీ సభ్యులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వి.ఆర్.పురం, కూనవరం మండలాలకు చెందిన మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణానికి జగ్జీవన్ రామ్ ఆశయాలే మార్గదర్శకం

: కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ సమతా దివస్ కార్యక్రమం గౌరవప్రదంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ మాట్లాడుతూ, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ తదితరులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి నివాళులు ఘనంగా అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాన్య కుటుంబం నుంచి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన జగ్జీవన్ రామ్ జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు, ముఖ్యంగా హరిత విప్లవంలో ఆయన పాత్ర చారిత్రాత్మకమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి నెల 30వ తేదీన అధికార బృందంతో గ్రామాలకు వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట స్మశాన వాటికల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాలు, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని విద్యావంతులైన యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు ఎవరైనా కలెక్టర్‌ను నేరుగా కలుసుకోవచ్చని స్పష్టం చేశారు.సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడానికి చేసిన కృషి అపారమని అన్నారు. జిల్లాలో వరి కొనుగోళ్లలో గణనీయ వృద్ధి నమోదైందని, భూ రీ సర్వే, పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ 50 సంవత్సరాల



పాటు పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా సేవలు అందించి దేశానికి విశేష సేవలు చేశారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ అంటరానితన నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ సాధికారత అధికారి రాజా దెబోరా, డీఆర్‌డీఏ పీడీ సింగయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఎస్సీ, ఎస్టీ నాయకులు చారువాక, ఎన్. మోహన్ కుమార్ ధర్మ, పల్నాటి శ్రీరాములు, భగవాన్ దాస్, ఎరుకల పోరాట సమితి, అంటరానితన నిర్మూలన సంస్థ ప్రతినిధులు, దళిత కెరటాల సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాతపట్నం మీడియా యూనియన్ అధ్యక్షుడిగా కట్టా మోహన్ ఐదోసారి ఏకగ్రీవ ఎన్నిక






**ప్రజా జ్యోతి రిపోర్టర్:- యం.నరేష్.**పాతపట్నం, మీడియా యూనియన్ అధ్యక్షుడిగా కట్టా మోహన్ ఐదోసారి ఏకగ్రీవ ఎన్నిక పాతపట్నం మీడియా యూనియన్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ కట్టా మోహన్ ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయనను తిరిగి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.మీడియా రంగంలో సుదీర్ఘ అనుభవంతో పాటు విశేష సేవలు అందించినందుకు గాను కట్టా మోహన్‌కు సభ్యులు మద్దతు ప్రకటించారు. పాతపట్నం నీలమణి దుర్గ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో లండ అప్పన్న,సింహాచలం, రమేష్ నాయుడు, కొట్నీ శ్రీనివాస్, గోపికృష్ణ, గుబ్బల శ్రీనివాస్, యం. నరేష్. అనిల్, కూర్మాపు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, మోహన్ వంటి సీనియర్ జర్నలిస్ట్ నాయకత్వంలో పనిచేయడం గర్వకారణమని తెలిపారు. ఆయన నాయకత్వంలో మీడియా రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తన ఎన్నికపై స్పందించిన కట్టా మోహన్, విలేకరుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులతో సమన్వయం సాధిస్తూ మీడియా సంఘాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.పాతపట్నం మీడియా యూనియన్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ కట్టా మోహన్ ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయనను తిరిగి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.మీడియా రంగంలో సుదీర్ఘ అనుభవంతో పాటు విశేష సేవలు అందించినందుకు గాను కట్టా మోహన్‌కు సభ్యులు మద్దతు ప్రకటించారు. పాతపట్నం నీలమణి దుర్గ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో లండ అప్పన్న, సింహాచలం, రమేష్ నాయుడు, కొట్నీ శ్రీనివాస్, గోపికృష్ణ, గుబ్బల శ్రీనివాస్, యం. నరేష్, అనిల్, కూర్మాపు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, మోహన్ వంటి సీనియర్ జర్నలిస్ట్ నాయకత్వంలో పనిచేయడం గర్వకారణమని తెలిపారు. ఆయన నాయకత్వంలో మీడియా రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తన ఎన్నికపై స్పందించిన కట్టా మోహన్, విలేకరుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులతో సమన్వయం సాధిస్తూ మీడియా సంఘాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# కోగంటి సత్యం చూపు...ఏ రాజకీయ పార్టీ వైపు మలుపు...!!

**జి.కొండూరు:( ఏప్రిల్ 5, స్పెషల్ స్టోరీ,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీలు లేకుండా... ఎలాంటి రాజకీయ పదవులు లేకుండా... "సదా మీ సేవలో "అంటూ పేద వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం అన్ని కులాలకు అతీతంగా పలు దేవాలయాల మరమ్మత్తుల కోసం,నిర్మాణాల కోసం అలాగే పలు చర్చి ప్రార్థన మందిరాల నిర్మాణాల కోసం కోగంటి సత్యం లక్షలాది రూపాయలను విరాలుగా ఇస్తుండడం పై దేవాలయ భక్తులు, అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమాజానికి సేవ చేయాలంటే ఎలాంటి రాజకీయ పదవులు అక్కరలేదని సేవా గుణం కలిగి ఉంటే చాలని కోగంటి సత్యం భావిస్తారు. గడిచిన 20 సంవత్సరాల కాలంలో కోగంటి సేవా కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు తన సొంత డబ్బులు ఖర్చులు పెడతాం పై ఇటు మైలవరం నియోజకవర్గంలోనూ....అటు విజయవాడ పట్టణ ప్రాంతంలోనూ అన్ని వర్గాల ప్రజల కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ మధ్యకాలంలో కోగంటి సత్యం మైలవరం నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ... రేసుగుర్రంలా ప్రజల వద్దకు చేరుతూ....పేద వర్గాల సమస్యల వింటూ, ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ అందరివాడి గా.... దానకర్ణుడిగా అన్ని వర్గాల ప్రజల మనస్సులను ఆకర్షిస్తుండడం పై పలు రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు విస్మయం చెందుతున్నారు. ఇప్పటికే కోగంటి సత్యం జి.కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో ఉన్న సి ఎస్ సి,ఆర్ సి ఎం చర్చ్ స్లాబ్ నిర్మాణాలకు ఒక్కొక్క దానికి 2 లక్షల 25 వేల రూపాయల మెటీరియల్ అందచేయడమే కాక కాళికామాత దేవాలయ



ప్రహరీ గోడ నిర్మాణం కు 1లక్ష రూపాయలు విరాళాలుగా ఇవ్వడంతో పాటు కొండపల్లి శాంతినగర్ లోని రామాలయానికి గోపురం నిమిత్తం లక్ష రూపాయలను అలాగే జి. కొండూరులోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయానికి 1,50 వేలు కమిటీ నిర్వాహలకు పంపిణీ చేయడం జరిగింది.అలాగే ఆత్కూరు, ముత్యాలంపాడు, కోడూరు గ్రామాల్లోని పలు చర్చి ప్రార్థన మందిరాలకు 4లక్షలు,4 లక్షలు మరొక 4 లక్షలు ఇలా అనేక దేవాలయాలకు కోగంటి సత్యం విరాళాలను అందిస్తుండడం పై నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు... కోగంటి సత్యం సేవా గుణాన్ని కొని ఆడుతున్నారు. ఇంత ప్రజాదరణ కలిగిన కోగంటి సత్యం వచ్చే ఎన్నికల్లో 2029 సంవత్సరంలో ఏదో రాజకీయ పార్టీ నుండి ఎన్నికల్లో పోటీ చేస్తారని,గ్రామ.. గ్రామాన ప్రజలు చర్చలు జరుపుతుండటం విశేషంగా చెప్పవచ్చు. ఒకవైపు కోగంటి సత్యం తాను కమ్యూనిస్టునని ఒకవేళ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటే కమ్యూనిస్టు నుండి పోటీ చేస్తానని చెబుతున్నారు. మరోవైపు కొంతమంది



యువకులు కోగంటి సత్యం జనసేన పార్టీలోకి వస్తారని చెబుతున్నారు. మరోవైపు కోగంటి సత్యం అమీతా షా తనను బిజెపి పార్టీలోకి రమ్మని ఆహ్వానించినట్లుగా చెబుతున్నారు. అలాగే 20209 సంవత్సరంలో కూడా తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కోగంటి సత్యం జోస్యం చెబుతున్నారు. అసలు కోగంటి సత్యం ఏ రాజకీయ పార్టీలోకి వెళ్తారు...?అనే ప్రశ్న ప్రతి ఒక్కరిలో మెదుగుతుందని చెప్పవచ్చు. ఏది, ఏమైనా కోగంటి సత్యం ఈసారి మంచి టార్గెట్ తోనే రాజకీయంగా ముందుకు సాగుతున్నారని చెప్పవచ్చు. ఏది...ఏమైనా కోగంటి సత్యం చూపు ఏ రాజకీయ పార్టీలోకి మలుపు తిరుగుతుందో...? తెలియాలంటే ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే...!!

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు

- వివాహ వేడుకలో పాల్గొన్న ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- ఘన స్వాగతం పలికిన అనకాపల్లి కుటుంబ సభ్యులు

**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం గాంధీనగర్ -2 లో అంగరంగ వైభవంగా జరిగిన అనకాపల్లి శ్రీనివాస రావు దుర్గాలక్ష్మి దంపతుల కుమారుని వివాహ వేడుకలో ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు పాల్గొన్నారు. వీరికి అనకాపల్లి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన జీవితం ప్రారంభించబోతున్న అనకాపల్లి లోకేష్ ( చిన్న ) ఇందుమతి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులను అభినందిస్తూ వారి దాంపత్య జీవితం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు అనకాపల్లి విజయలక్ష్మి ,మొకర ఆదిబాబు,అనకాపల్లి శ్రీనివాస రావు , పి. ఎ.సి.ఎస్ మాజీ అద్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,మొకర సత్యన్నారాయణ ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా డాక్టర్ బాబు జగజివన్ రామ్ జయంతి వేడుకలు

సామాజిక న్యాయం సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు

పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 5ప్రజా జ్యోతి ప్రతినిది (జ.మదుసుదన్ రెడ్డి )**స్వాతంత్ర సమరయోధుడు గొప్ప సంఘసంస్కర్త,వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా రక్షణ మంత్రిగా కూడా దేశానికి సేవలు అందించిన భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఎంఎస్పి పార్టీ ఆళ్లగడ్డమండల అధ్యక్షులు బాల ఓబులేసు, జిల్లా అధికార ప్రతినిధి కేపీ ఓబులేసు మాదిగల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎంఎస్పి మండల అధ్యక్షులు నాగిపోగుల బాల ఓబులేసు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి కెపిఓబులేసు ఎం ఎస్ పి దొర్నిపాడు మండల సీనియర్ నాయకులు బాల లింగమయ్య, యం ఈ ఫ్ నాయకులు తిరుపతయ్య,యం ఎస్ పి సీనియర్ నాయకులు ఎస్ ఓబులేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉయ్యాలవాడ మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు మాదిగ, లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశ ఉప ప్రధానిగా బాబు జగజీవన్ రామ్ పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి బాటలో నడిపించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రమదానంతో ఇంకుడు గుంతలు




**కూనవరం, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**ఏ ఎస్ డి ఎస్ ఆధ్వర్యంలో కూనవరం మండలంలోని పెద్ద పోలిపాక, చిన్న పోలిపాక, గుండువారిగూడెం గ్రామాల్లో గ్రామస్తులు శ్రమదానం ద్వారా బోరింగ్‌ల వద్ద ఇంకుడు గుంతలు తవ్వించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని నీటి సంరక్షణకు ముందుకొచ్చారు. గుండువారిగూడెం గ్రామంలో మూడు ఇంకుడు గుంతలు, పెద్ద పోలిపాకలో రెండు ఇంకుడు గుంతలు మరియు ఒక డ్రైనేజీ నిర్మాణం చేపట్టగా, చిన్న పోలిపాకలో మూడు ఇంకుడు గుంతలు తవ్వించారు. శ్రమదానంలో పాల్గొన్న వారికి చిన్న పోలిపాకలో 145, పెద్ద పోలిపాకలో 64, గుండువారిగూడెంలో 65 మందికి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ ఇంకుడు గుంతలు తవ్వడం వల్ల భూగర్భ జలాలు అంతరించిపోకుండా నీరు తిరిగి భూమిలోకి చేరి నిల్వ అవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడితే భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని అన్నారు. బోరింగ్‌ల వద్ద నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, కాలరా, మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని, అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునిల్ కుమార్, వార్డు సభ్యులు దేగల శ్రీహరి, వరలక్ష్మి, ఏ ఎస్ డి ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రవి నేరుపటి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను.ఆశీర్వదించిన గంగుల బ్రిజేంద్రారెడ్డి

**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 5 ప్రజా జ్యోతి ప్రతినిది జ.మదుసుదన్ రెడ్డి** ఆళ్ళగడ్డ మండలం, కోట కందుకూరు గ్రామం లో వక్కపెళ్ల మహబూబ్ భాష గారి కుమార్తె నిఖా వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియ జేసిన మాజీ శాసనసభ్యులు శ్రీగంగుల బ్రిజేంద్రారెడ్డి



## బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బాపట్లలో వైఎస్ఆర్‌సీపీ నేతల నివాళులు

**బాపట్ల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**పేదల హక్కుల కోసం జీవితాంతం రాజకీయాల్లో పోరాటం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బాపట్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త కోన రఘుపతి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా బూత్ కమిటీ ఉపాధ్యక్షుడు ఇనగలూరి మాల్యాద్రి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు, సమతా వాది, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా దేశానికి విశేష సేవలందించిన మహానుభావుడని అన్నారు. భారతదేశ తొలి కేబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా కార్మిక చట్టాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని, న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చట్టసభల్లో ఆమోదింపజేయడంలో విశేష కృషి చేశారని గుర్తుచేశారు. హరిత విప్లవ కాలంలో ఆహార మరియు వ్యవసాయ శాఖల మంత్రిగా దేశాన్ని ఆహార కొరత నుంచి బయటపడేలా చేసిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. అలాంటి మహనీయుడిని స్మరించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బాపట్ల పట్టణ, మండల కన్వీనర్లు కాగిత సుధీర్ బాబు, మరుపురోలు కొండల్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు చిన్నపోతుల హరి బాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని కృష్ణమూర్తి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చెంచయ్య కోకిలగడ్డ, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు చల్ల రామయ్య, నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బడుగు ప్రకాష్, టౌన్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు జోగి రాజాబాబు, పార్టీ నాయకులు అనిల్ కుమార్, బొనిగల, మూలపాలెం సర్పంచ్ పుసులూరి వీర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# స్టడీ సర్కిల్ వెలవెల!

**నిరుద్యోగులు విలవిల**
**నోటిఫికేషన్లు లేక పేటలోని స్టడీ సర్కిల్ నిర్వీర్యం**
**బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల మందికి శిక్షణ, ఉద్యోగాలు**
**ఉసూరుమంటున్న నిరుద్యోగులు**



**సూర్యాపేట :** బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే కలలను సాకారం చేసిన స్టడీ సర్కిళ్లు.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నిర్వీర్యమైపోయాయి. ఎన్నికల సమయంలో ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు నిరుద్యోగుల ఆశలను ఆవిరి చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నోటిఫికేషన్లు, అదే స్థాయిలో స్టడీ సర్కిళ్లలో ఉచితంగా కోచింగ్ ఇచ్చి, వందలాది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన స్టడీ సర్కిళ్లు నేడు వెలవెల పోతున్నాయి.తెలంగాణ పర్యాటకం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల ఫలితాలు ప్రతి కుటుంబానికి దక్కేవి. ఏదో ఒక వర్గమో... జాతికో కాకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందేవి. దీంతో తరతరాలుగా అట్టడుగున ఉండి, సాయం కోసం ప్రభుత్వం వైపు దీనంగా చూస్తున్న వర్గాల కోసం చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచిన విషయం విదితమే. అందులో నిరుద్యోగుల కోసం స్టడీ సర్కిళ్లు ఏర్పాటు ఒకటి. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయించారు. నాడు కొలువుల భర్తీకి ప్రకటనలివ్వడమే కాదు,.. పరీక్షలకు తయారయ్యేందుకు సర్కారే సాయం అందించేలా స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి వివిధ బ్యాచ్‌ల ద్వారా 550 మంది వరకు లబ్ధి చేకూర్చారు. తొలుత స్టడీ సర్కిల్‌లో ప్రతి అభ్యర్థికి నెలకు రూ.1500 చెల్లించగా కేసీఆర్ ఒకే సారి మెస్ చార్జీలను రూ.2250కు పెంచారు. దీంతో పాటు పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా ప్రతి ఒక్కరికి రూ.2500 విలువైన స్టడీ మెటీరియల్‌ను అందజేసేవారు. స్టడీ సర్కిల్‌లో ప్రతి బ్యాచ్‌కు 100 మంది విద్యార్థులకు అవకాశం ఉండగా, అర్హత సాధించిన ప్రతి అభ్యర్థిపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా నోటు పుస్తకాలను ఉచితంగా ప్రభుత్వమే అందించింది. శిక్షణ పొందుతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించడంతో పాటు ప్రతి నెలా బాలికలకు రూ.150, బాలురకు రూ.100 అందజేశారు. తద్వారా శిక్షణ పొందిన నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించడంతో వారి కలలు సాకారం కావడమే కాకుండా ప్రభుత్వ లక్ష్యం నెరవేరింది.

**రెండేళ్లుగా తెరుచుకోని స్టడీ సర్కిల్..**

సూర్యాపేటలోని ఎస్సీ స్టడీ సర్కిల్ రెండేళ్లుగా తెరుచుకోవడం లేదు. ఏదైనా ఉద్యోగాల కోసం ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదలైన తరువాత స్టడీ సర్కిల్‌లో అభ్యర్థులను తీసుకోవడానికి నోటిఫికేషన్లు విడుదల చేస్తారు. ఇలా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చివరి సారిగా 2023 ఆగస్టులో నోటిఫికేషన్ విడుదల కాగా నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు పది బ్యాచ్‌లు పూర్తయ్యాయి. దీంతో సుమారు 550 మందికి ఎస్ఐ, గ్రూప్-2, గ్రూప్-4, కానిస్టేబుల్, బ్యాంకు, రైల్వే తదితర ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. ఇక రెండేళ్ల కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల ఊసే లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియామకాలు పూర్తయిన అభ్యర్థులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు ఇవ్వగా, ఒకటీ రెండు నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రెండు నెలల క్రితం స్టడీ సర్కిల్‌లో అభ్యర్థుల కోసం నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ ఫలితాలు మాత్రం విడుదల కాకపోవడంతో అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తక్షణమే శిక్షణ ప్రారంభించాలి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం వెనుకబడిన తరగతులైన ఎస్సీ, ఉపకులాలకు ప్రతి సంవత్సరం ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించేందుకు కృషి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నోటిఫికేషన్ రాలేదు. స్టడీ సర్కిల్ ప్రారంభించలేదు. దీంతో నిరుద్యోగులకు నష్టం వాటిల్లుతున్నది. తక్షణమే స్టడీ సర్కిల్ ప్రారంభించి పేద విద్యార్థులకు శిక్షణ అందించాలి.

# పదవుల కోసం విలవిల!

**నిజామాబాద్ :** అధికార కాంగ్రెస్ పార్టీలో అసంతృప్త రాగాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పదవుల కోసం ఎదురు చూస్తున్న నేతలకు భంగపాటు తప్పకపోవడంతో ముఖ్య నేతలపై నిట్టూరుస్తున్నారు. బహిరంగంగానే కాంగ్రెస్ పార్టీ అధిష్టానంపై నిప్పులు చెరుగుతున్నారు. వర్గాలుగా విడిపోయిన నేతలంతా ఎవరికి వారు పదవుల కోసం చాలా రోజుల నుంచి పైరవీలు చేసుకుంటున్నారు. పదవుల కోసం అర్రులు చాచిన నేతలకు పార్టీ పదవులు దక్కాయి. పార్టీ పదవులు చేపట్టిన నేతల్లోనూ అంసతృప్తి రగులుతోంది.తెలంగాణ పర్యాటకం ప్రభుత్వంలోనే కీలకమైన పోస్టులు అప్పగించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. దీంతో అధిష్టానం వీరి మొర వినకపోవడంతో కొంత మంది నేతలు బహిరంగంగానే తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. కొందరైతే ఒకడుగు ముందుకేసి ఫ్లెక్సీ రాజకీయాలకు తెర లేపారు. ఓ నేత పేరిట నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు కావడం తో హస్తం పార్టీలో దుమారం రేపుతోంది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సొంత జిల్లాలో పదవుల కోసం జరుగుతోన్న తంతుపై సర్వత్రా విస్మయం ఏర్పడింది. ప్రభుత్వంలో పదవులు చేపట్టేందుకు ఉమ్మడి జిల్లా నేతలకు సమర్థత లేదా? అని నిలదీస్తున్నారు. అర్హతలు ఉన్నప్పటికీ పదవులు కట్టబెట్టకపోవడానికి కారణాలు ఏమిటి? అని ప్రశ్నిస్తున్నారు.

**ఫ్లెక్సీలకు పదవులు రాలేనా...?**

ఎమ్మెల్యేలకు తోడుగా సీనియర్ లీడర్లు పార్టీ తీరుపై భగ్గుమంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా రెండున్నరేళ్ల కాలమే మిగిలి ఉంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పగటి కలగానే మారనుంది. మిగిలిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పదవులు వరించడం లేదు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పోస్టులు ఆశించిన వారికి తీపి కబురు రాకపోవడంతో అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారు. పదవుల పంపకాలపై నేడు, రేపు అంటూ కాలం గడుపుతుండడంతో జీర్ణించుకోలేక పోతున్నారు. ముఖ్య నేతలను ప్రసన్నం చేసుకోవడానికి వారి పేరిట ప్రకటనలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. జేబులు ఖాళీ అవుతున్నప్పటికీ ఆశించిన గౌరవం దక్కకపోవడంతో నేతలంతా గుర్రుమంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో అనేకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి పార్టీలు మారకుండానే నిబద్ధతతో కొనసాగుతున్నారు. గతంలో పార్టీ మారేందుకు అవకాశాలు వచ్చినప్పటికీ కండువా మార్చలేదు. కానిప్పుడు గోడ దూకి వచ్చిన వారికే అగ్ర తాంబూలం దక్కుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ మారిన లీడర్లకు మొన్న నగరపాలక, పురపాలక ఎన్నికల్లో కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లు దక్కించుకోవడంతో పాత నేతలకు మింగుడు పడడం లేదు. పార్టీలు మార్చినోడికే ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటి? అని నిలదీస్తున్నారు. ఫలితంగా వర్గ విభేదాలు రోజురోజుకు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. తాజాగా ఓ మాజీ ప్రజా ప్రతినిధి పేరిట వెలిసిన ఫ్లెక్సీలు చర్చనీయాంశం అవుతున్నాయి. పార్టీ కోసం పని చేస్తే పదవులు ఇవ్వరా? అంటూ నిలదీయడం కాంగ్రెస్ పార్టీలో గందరగోళానికి, అసంతృప్తికి అద్దం పడుతోంది.

**మంత్రి, విప్ పదవుల్లోనూ ధోకా..**

రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చోటు కరువైంది. ప్రభుత్వం ఏర్పాటు నుంచి నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా ప్రయత్నాలు చేసినప్పటికీ సీనియర్, జూనియర్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం దక్కలేదు. పి.సుదర్శన్ రెడ్డికి క్యాబినెట్ ర్యాంక్‌తో ప్రభుత్వ సలహాదారుగా నియమించి చేతులు దులుపుకున్నారు. ఫలితంగా ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి లేకపోవడంతో ప్రభుత్వంలో చక్రం తిప్పే లీడరే కరువయ్యారు. తెలంగాణలో తొలిసారి ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి పి.సుదర్శన్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంతారావులు ఎమ్మెల్యేలుగా గెలిచినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బడ్జెట్ సమావేశాల సమయంలో శాసన మండలి, శాసన సభలో ప్రభుత్వ విప్‌లుగా పలువురిని ప్రభుత్వం నియమించింది. క్యాబినెట్ ర్యాంక్ కలిగిన ఈ పదవుల్లోనూ ఉమ్మడి జిల్లాకు మోసమే మిగిలింది. ఎమ్మెల్యేలకు విప్ పదవులు దక్కలేదు.తెలంగాణ పర్యాటకం ఆది నుంచి మంత్రి పదవి లేక, విప్‌లుగా నియామకం జరగక అడుగడుగునా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ధోకా జరుగుతోంది. కొత్త ప్రభుత్వాలు ఏర్పాటైన తర్వాత అసెంబ్లీ స్థాయి సంఘాల నియామకం చేపట్టడం ఆనవాయితి.

## కాంగ్రెస్ అరాచక పాలన అంతు చూస్తాం
## జడ్పీ మాజీ చైర్‌పర్సన్



**జగిత్యాల :** రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాలు అధికార మదంతో చేసిన దాడిని జగిత్యాల జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణ పర్యాటకం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అరాచక పాలన అంతు చూస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా రౌడీల రాజ్యంగా మార్చేశారని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్‌ను ఎవరూ చెదిపేయలేరని అన్నారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. చిల్లర దాడులకు బీఆర్ఎస్ భయపడదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ 60 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ అని, కేసీఆర్ సైనికులుగా ప్రజల పక్షాన సమస్యల పట్ల పోరాడుతామని వెల్లడించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు అయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, పాక్స్ మాజీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కమలాకర్ రావు, ఎల్లా రాజన్న, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి..
## హుజూరాబాద్ ప్రజలను శిక్షించకండి



హుజురాబాద్‌లో డంపింగ్ యార్డును రద్దు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. అయినా హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చే చెత్త మొత్తం మా హుజురాబాద్ కు తీసుకురావడం ఎందుకు? మా ప్రజలు ఏం తప్పు చేశారు? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. నిన్న నేను హుజురాబాద్ బంద్‌కు పిలుపునిస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి అద్భుతంగా విజయవంతం చేశారని తెలిపారు. ఒక్క దుకాణం కూడా తెరవకుండా ప్రజలు ఐక్యంగా నిలబడి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారని పేర్కొన్నారు. ఇది హుజురాబాద్ ప్రజల ఆవేదనకు నిదర్శనమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నా మీద కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి. కానీ హుజురాబాద్ ప్రజలను శిక్షించకండి అని కోరారు. ఇతర ప్రాంతాల చెత్తను మా హుజురాబాద్ పై మోపాలని ప్రయత్నించడం అన్యాయమని అన్నారు. నిన్నటి బంద్‌తో ప్రభుత్వం మేల్కొని వెంటనే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏప్రిల్ 7 ఉదయం 10 గంటల నుంచి 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేపడతానని ప్రకటించారు. ప్రజల కోసం పోరాటం ఆగదని, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు

## కొలనూరులో వైకుంఠ రథానికి గ్రామస్తుల విరాళం



ఓదెల, ఏప్రిల్ 5 : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామంలో విరాళాలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని గ్రామస్తులకు ఆదివారం అందజేశారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటిక స్థలం వరకు వెళ్లడానికి అంతిమయాత్రకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామంలోని కొందరు 'మానవసేవయే మాధవ సేవ' పేరా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి వైకుంఠ రథానికి విరాళాలను సేకరించారు. విరాళాల రూపంలో వచ్చిన డబ్బులతో వైకుంఠ రథాన్ని కొనుగోలు చేసి ఆదివారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సమావేశంలో కరీంనగర్ కు చెందిన సామాజిక సేవకుడు, ప్రముఖ డాక్టర్ రఘురామన్ హాజరై విరాళాధాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలోనే సరైన తృప్తి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విరాళా దాతలతో పాటు నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. అలాగే ప్లాస్టిక్ నిషేధానికి బట్ట సంచులను డాక్టర్ రఘురామన్ అందజేసి, అవగాహన కల్పించారు. గ్రామంలో రూపాయి తీసుకోకుండానే వైకుంఠ రథం అందుబాటులో ఉంచుతామని గ్రామపంచాయతీ పాలకవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు కన్నెబోయిన ఓదెలు యాదవ్, సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, శివాలయం చైర్మన్ కలకొండ చిన్న రాజిరెడ్డి, పాకాల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బైరి రవి గౌడ్, మాజీ సర్పంచ్ మాటూరి వెంకటస్వామి, పెద్దపల్లి ఏఎంసీ డైరెక్టర్ కొల్లూరి చందు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల నరసయ్య, పత్తి బుచ్చిరెడ్డి, జంగం కొమురయ్య, ఆర్యవైశ్య సంఘ నాయకులు ముస్త్యాల శ్రీనివాస్, యాంసాని కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రామునిపల్లిలో వైభవంగా సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

సుల్తానాబాద్ రూరల్ ఏప్రిల్ 5: పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని రామునిపల్లి గ్రామంలోని ఆలయంలో సీతా రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల ను వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా నాగవెల్లి, పుష్ప యాగం, సప్తవర్ణాలు, తీర్థ ప్రసాదం వినియోగం. పండిత సన్మానం, తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.
ఈ కార్యక్రమంలో రామునిపల్లి సర్పంచ్ అనసూర్య, ఉప సర్పంచ్, పాలక వర్గం, కనుకుల సర్పంచ్ కర్రె కవిత, అర్చకులు. ఎస్ ప్రసాదచార్యులు, కాందూరి వాసు, అనిల్ కుమార చార్యులు, సంతోష్, శంకర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# నేటి సమాజానికి దార్శనికుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**– యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్**

**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** నేటి సమాజానికి డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ దార్శనికుడని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని యుటిఎఫ్ ఆధ్వర్యంలో బద్వేలులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, రాజకీయవేత్తగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, ఉప ప్రధాని గా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్, అంచెలంచెలుగా ఎదిగి దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించాడన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో భాగంగా సత్యాగ్రహం, క్విట్ ఇండియా, శాసనోల్లంఘన ఉద్యమం వంటి వాటిలో క్రియాశీలకంగా పాల్గొని, ప్రజల చేత బాబూజీ అని పిలిపించుకుంటూ దేశ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నాడన్నారు. సామాజిక సమానత్వం అమలు కోసం, కుల రహిత సమాజం కోసం ఎంతగానో కృషి చేశాడన్నారు. స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, పార్లమెంట్ స్పీకర్ గా ఉప ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసే పార్లమెంటు చరిత్రలో మైలురాయిగా నిలిచాడన్నారు. తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చిన వ్యక్తిగా గుర్తింపు పొందాడని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపిస్తూ దళిత బంధుగా కీర్తించబడ్డారన్నారు. కార్మిక చట్టాల్లో మార్పుల కోసం, వ్యవసాయ రంగంలో సంస్కరణల కోసం అనేక పోరాటాలు చేసి, వాటిని సాధించి పెట్టి పేదల పక్షపాతిగా కీర్తించబడ్డారని తెలిపారు. ఇలాంటి మహనీయుని అడుగుజాడల్లో నేటి యువత నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన తెలిపారు. పాలకులు ఆయన ఆశయాల అమలుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివ ప్రసాద్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేల్ మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, మండల కార్యదర్శి సి.హెచ్.సాగర్, ఉపాధ్యాయులు జాలా గురయ్య, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్,ఓబులరెడ్డి రమణా రెడ్డి,బద్వేలు మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు బీరం జయ రామి రెడ్డి, పాలకొండు రాజశేఖర్ రెడ్డి,ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య,కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష, మాజీ కౌన్సిలర్ రవి, బద్వేలు మున్సిపాలిటీ మాజీ పట్టణ అధ్యక్షులు కొంకుల రాంబాబు, బిజివేముల రమణారెడ్డి, అశోక్ కుమార్ రాజు, బిజివేముల శ్రీనివాస రెడ్డి,పఠాన్ మౌలాలి, రసూల్, సిమెంట్ షరీఫ్,బోవిళ్ళ నరసింహారెడ్డి, ఉపత్తి సుబ్బారెడ్డి, గాజులపల్లి రమణా రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,గురు ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి,కోటపాటి పెంచలయ్య, అందూరు వెంకట సుబ్బా రెడ్డి, దళిత నాయకులు బత్తలకూరి కేశవ, కమలాపురం బాలయ్య, మల్లయ్య, అనకర్ల సుందర్, తదితర నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మన రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఉభయ చట్టసభల్లో అమరావతి








**మెలియాపుట్టి (ప్రతినిది) ప్రజా జ్యోతి ఏప్రిల్ 05** రాజధానిగా ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా మన విజయనగరం పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ కలి శెట్టి. అప్పలనాయుడు గారు నా రాష్ట్రం- ఆంధ్రప్రదేశ్ నా రాజధాని-అమరావతి రాజధానిగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా తన పార్లమెంట్ చట్టసభలో మన ప్రియతమ ప్రధానమంత్రి వర్యులు మాన్యశ్రీ నరేంద్ర మోడీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి మన ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, మన ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, అమరావతి ప్రాంత రైతాంగానికి, ఆంధ్ర ప్రజానీకానికి ధన్యవాదాలు తెలుపుతూ అమరావతిని ఆంధ్ర రాష్ట్రానికి ఏకైక రాజధానిగా ఎందుకు ఉండాలని ఆవశ్యకతను గౌరవ శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు తన సుదీర్ఘమైన ప్రసంగం రూపంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి అర్థమయ్యే విధంగా ప్రసంగించడం పట్ల హర్షాన్ని వ్యక్తం పరుస్తూ. శ్రీకాకుళం పార్లమెంటరీ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అనపాన. రాజశేఖర్ రెడ్డి ఈరోజు రణస్థలంలో విజయనగరంఎంపీ గారి స్వగృహంలో శ్రీ కలిశెట్టి. అప్పలనాయుడు గారిని ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పెద్ద పద్మాపురం సర్పంచ్ ప్రతినిధి సీనియర్ టిడిపి నాయకులు మాలతి. శ్రీధర్, గిరిజన నాయకురాలు బైరసింగి. ధరణి, స్థానిక టిడిపి నాయకురాలు బసవ. జీవేశ్వరి, యచ్చిన. నాని తదితరులు పాల్గొన్నారు జై అమరావతి? జై జై అమరావతి??

## దొడియం గ్రామంలో షా శాలంపీర్ ఖాద్రీవారి ఉరుసు తేదీ ఖరారు

**మే 7, 8, 9 తేదీలలో ఉరుసు మహోత్సవం**

దొడియం దర్గా ఉరుసుకు ఏర్పాట్లు ప్రారంభం

ఉరుసు తేదీ ఖరారు చేయడంతో గ్రామంలో సందడి

ఘనంగా నిర్వహించనున్న షా శాలంపీర్ ఖాద్రీవారి ఉరుసు మహోత్సవం ??



**ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామంలో మషాయక్ హజరత్ సయ్యద్ షా శాలంపీర్ ఖాద్రీవారి ఉరుసు మహోత్సవం నిర్వహణకు తేదీలు ఖరారు అయ్యాయి. గ్రామంలోని దర్గా వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉరుసు మహోత్సవం ఈ సంవత్సరం మే 7, 8, 9 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, మతపరమైన కార్యక్రమాలు, అన్నదానం మరియు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉరుసు మహోత్సవానికి దొడియం గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రార్థనలు నిర్వహిస్తారని వారు పేర్కొన్నారు.గ్రామ ప్రజలు మరియు కమిటీ సభ్యులు కలిసి ఉరుసు మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## సిపిఐ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి వేడుకలు



**గుంతకల్లు ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118.వ జయంతి వేడుకలను ఆదివారం సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు,కార్యకర్తలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ భారతదేశ ప్రధానిగా, దళిత నాయకుడిగా ఆయన దేశానికి చేసిన సేవలు గురించి సిపిఐ నాయకులు కొరియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దుల్హా దుల్హాన్ లను ఆశీర్వదించిన కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె ఎప్రిల్ = 5 ప్రజా జ్యోతి ప్రతినిది** నంద్యాల పట్టణం ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన కట్టెల హస్సేన్ సాహెబ్ కూతురు పెళ్ళికి హాజరు అయి దుల్హా దుల్హాన్ లను ఆశీర్వదించిన బనగాన పల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి వైసిపి నాయకులు పాల్గోన్నారు



# ఒక గొప్ప తరం వెళ్ళిపోతోంది.!

**బనగానపల్లె ఎప్రిల్ = 5 ప్రజా జ్యోతి ప్రతినిది.** గొప్పగా బతికిన వారు ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక గొప్పతరం కనుమరుగవుతోంది.అన్నం తినే ముందు ఇతరుల ఆకలి'ని గుర్తించిన తరం. ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం బాధ్యతల్ని ఎరిగిన తరం. 'నేను' అనకుండా 'మనం' అంటూ బతికిన తరం. డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివిన తరం. గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం. కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం. మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. టీవీలు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. జి పి యస్లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం. సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం. ఎసీలు, కూలర్లు లేకున్నా ఆరుబయట హాయిగా నిద్రించిన తరం. మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం. పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం. రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం. ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం. ఏడు ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి – అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం. కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం. క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే – వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం. వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం. సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు – తెలుపు సినిమాలు చూసిన తరం. ఇంటి ముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం. పని మనుషులతో, యోగాల తో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం. ఆస్తులకన్నా, ఆప్యాయతల కు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం. ఉమ్మడి కుటుం బాలుగా ఆనందంగా జీవించిన తరం. భేదాభిప్రాయాలు న్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం. వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం. ఇతరుల మేలు కోరుకున్న తరం. నీతి నిజా యితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం. రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం. కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం. హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం. బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం. లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం. కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం. ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావా లనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం. ఆడంబ రాలకు దూరంగా ఉన్న తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం. త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం. అలాంటి తరంలోని అపురూపమైన గొప్పవ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు. వారిని కోల్పో తుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే! భవిష్యత్తు అంధకారమే! అందులో ఎలాంటి అతిశయోక్తి లేదు



## బిజినెస్

### కస్టమర్లకు గుడ్‌న్యూస్.. మారుతీ సుజుకీ టార్గెట్!



కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా తమ సర్వీస్ నెట్‌వర్క్‌ని మరింత పటిష్టం చేసుకుంటోంది. ఇందులో భాగంగా 2025--26 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 502 సర్వీస్ టచ్‌పాయింట్స్‌ని ఏర్పాటు చేసింది. ఇవి ఎరీనా, నెక్సా వర్క్‌షాప్స్, మారుతీ సుజుకీ సేల్స్ అండ్ సర్వీస్ పాయింట్స్, సర్వీస్--ఆన్--వీల్స్, బాడీషాప్--ఆన్--వీల్స్ ఫార్మాట్లలో ఉన్నాయి. ప్రస్తుతం 5,926గా ఉన్న టచ్‌పాయింట్స్‌ని 2030--31 ఆర్థిక సంవత్సరం నాటికి 8,000కి పెంచుకోవాలని నిర్దేశించుకున్నట్లు సంస్థ ఎండీ హిసాషి టకెయుచి తెలిపారు. ఎక్కడైనా, ఎప్పుడైనా సరే తమకు అవసరమైనప్పుడు స్పేర్ పార్ట్స్, సర్వీస్ సెంటర్లు అందుబాటులో ఉంటాయనేది కస్టమర్లకు ఒక భరోసాకల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. దానికి అనుగుణంగానే తమ నెట్‌వర్క్‌ని తీర్చిదిద్దుకుంటున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా.. గుజరాత్‌లోని కొత్త తయారీ ప్లాంటులో ఉత్పత్తి సామర్థ్యాన్ని 2.5 లక్షల యూనిట్లకు పెంచుకునేందుకు రూ. 10,189 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు కంపెనీ గత నెలలో వెల్లడించింది. 2030--31 నాటికి 40 లక్షల వార్షికోత్పత్తి సామర్థ్యాన్ని నిర్దేశించుకుంది.

### త్వరలో స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల ప్రవాహం!




ముంబై: నకిలీ అప్లికేషన్లు(యాప్స్)తో స్టాక్ మార్కెట్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే పేర్కొన్నారు. దీంతో మదుపరుల రక్షణార్థం గూగుల్, మెటా తదితర టెక్నాలజీ దిగ్గజాలు ఆర్థిక నియంత్రణ సంస్థలతో కలసి పనిచేయాలని సూచించారు. త్వరలోనే మరోసారి స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల ప్రవాహానికి వీలున్నట్లు అంచనా వేశారు. వెరసి మార్కెట్లో వాటాదారులందరికీ రక్షణ కల్పింపంచవలసి ఉన్నట్లు పేర్కొన్నారు. దేశీయంగా యూనిక్ ఇన్వెస్టర్ల సంఖ్య 14 కోట్లను తాకినట్లు వెల్లడించారు. మరోపక్క మార్కెట్ క్యాపిటలైజేషన్(విలువ) 423 లక్షల కోట్లకు చేరినట్లు తెలియజేశారు. వెరిఫైడ్ యాప్ లేబుల్‌ను గూగుల్ ప్రవేశపెట్టిన సందర్భంగా పాండే ఈ అంశాలను ప్రస్తావించారు.

# రూపాయి రక్షణలో.. మరింత తగ్గిన ఫారెక్స్, బంగారం నిల్వలు



ముంబై: అధిక చమురు ధరలు, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ కాపాడే చర్యలు విదేశీ మారకం నిల్వలపై ప్రభావం చూపిస్తున్నాయి. మార్చి 27తో ముగిసిన వారంలో విదేశీ మారకం నిల్వలు (ఫారెక్స్) అంతకుముందు వారంతో పోల్చితే 10.29 బిలియన్ డాలర్లు తగ్గి 688.06 బిలయన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గత వారంలోనూ ఫారెక్స్ నిల్వలు 11.41 బిలియన్ డాలర్లు తగ్గడం గమనార్హం. ఇరాన్--ఇజ్రాయెల్/అమెరికా యుద్ధానికి ముందు ఫిబ్రవరి 27న దేశ ఫారెక్స్ నిల్వలు ఆల్‌టైమ్ గరిష్ఠం 728.49 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. మార్చి 27తో ముగిసిన వారంలో విదేశీ మారకం నిల్వల్లో.. కరెన్సీ అసెట్స్ 6.62 బిలియన్ డాలర్లు తగ్గి 551.07 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. బంగారం నిల్వల విలువ 3.66 బిలియన్ డాలర్లు తగ్గి 113.52 బిలియన్ డాలర్లుగా ఉంది. ఐఎంఎఫ్ వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ విలువ 17 మిలియన్ డాలర్లు పెరిగి 18.64 బిలియన్ డాలర్లకు చేరింది.

# అందుకేనా 'ఒరాకిల్'లో ఉద్యోగుల తొలగింపు!




ప్రముఖ అమెరికన్ టెక్ దిగ్గజం ఒరాకిల్ వేలాది ఉద్యోగులను తొలగించిన విషయం పెద్ద చర్చకు దారితీసింది. ఈ ఘటన మరువకముందే.. కంపెనీ విదేశీ ఉద్యోగులను నియమించడానికి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు స్వీకరించడానికి సిద్ధమైంది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు సంబంధించిన ఫెడరల్ డేటా ప్రకారం.. ఒరాకిల్ 2025-26 ఆర్థిక సంవత్సరాలలో హెచ్-1బీ కార్మికులను నియమించుకోవ డానికి సుమారు 3,126 పిటిషన్లు దాఖలు చేసింది. ఇందులో 2026లో మాత్రమే 436 దరఖాస్తులు ఉన్నాయి. టెక్నాలజీ, రక్షణ వంటి ప్రత్యేక నైపుణ్యాలున్న విదేశీ ఉద్యోగులను కంపెనీ నియమించుకోవచ్చు. అయితే... అంతకంటే ముందు సంస్థలో అదే నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులు లేరని సంస్థ నిరూపించాల్సి ఉంటుంది. ఈ కారణంగానే ఒరాకిల్ భారీ లేఆఫ్స్ చేపట్టిందని చెబుతున్నారు. ఒరాకిల్ ఉద్యోగుల తొలగింపులు తీవ్ర విమర్శలకు గురయ్యాయి. చాలామంది ఉద్యోగులు అకస్మాత్తుగా తమ ఉద్యోగాలు కోల్పోయారు. కంపెనీ పంపిన ఈమెయిల్‌లో సంస్థ అవసరాల దృష్ట్యా మీ ఉద్యోగాన్ని రద్దు చేస్తున్నామని తెలియజేశారు. ఉద్యోగం నుంచి తొలగించిన వారికి కొంతమేర పరిహారం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఒరాకిల్ కంపెనీ కంటే ముందు.. అమెజాన్ కూడా 16000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే సమయంలో 2675 హెచ్-1బీ పిటిషన్లు దాఖలు చేసింది. దీన్నిబట్టి చూస్తే.. ఇది పెద్ద కంపెనీలు అనుసరిస్తున్న ఒక సాధారణ ధోరణిగా కనిపిస్తోంది. దీనిని అమెరికాలో చాలామంది తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. విదేశీ ఉద్యోగులను ఎక్కువగా నియమించడం వల్ల స్థానిక అమెరికన్ ఉద్యోగులకు అవకాశాలు తగ్గుతున్నాయని వారు భావిస్తున్నారు.

### రూపాయి రక్షణలో.. మరింత తగ్గిన ఫారెక్స్, బంగారం నిల్వలు



ముంబై: అధిక చమురు ధరలు, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ కాపాడే చర్యలు విదేశీ మారకం నిల్వలపై ప్రభావం చూపిస్తున్నాయి. మార్చి 27తో ముగిసిన వారంలో విదేశీ మారకం నిల్వలు (ఫారెక్స్) అంతకుముందు వారంతో పోల్చితే 10.29 బిలియన్ డాలర్లు తగ్గి 688.06 బిలయన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గత వారంలోనూ ఫారెక్స్ నిల్వలు 11.41 బిలియన్ డాలర్లు తగ్గడం గమనార్హం. ఇరాన్--ఇజ్రాయెల్/అమెరికా యుద్ధానికి ముందు ఫిబ్రవరి 27న దేశ ఫారెక్స్ నిల్వలు ఆల్‌టైమ్ గరిష్ఠం 728.49 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. మార్చి 27తో ముగిసిన వారంలో విదేశీ మారకం నిల్వల్లో.. కరెన్సీ అసెట్స్ 6.62 బిలియన్ డాలర్లు తగ్గి 551.07 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. బంగారం నిల్వల విలువ 3.66 బిలియన్ డాలర్లు తగ్గి 113.52 బిలియన్ డాలర్లుగా ఉంది. ఐఎంఎఫ్ వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ విలువ 17 మిలియన్ డాలర్లు పెరిగి 18.64 బిలియన్ డాలర్లకు చేరింది.

# బోణీ కొట్టిన లక్నో.. ఎస్ఆర్‌హెచ్‌కు రెండో ఓటమి



సీనియర్ పేసర్ జయ్‌దేవ్ ఉనద్కట్ మాత్రం భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఉనద్కట్ 3.5 ఓవర్లలో ఏకంగా 50 పరుగులిచ్చాడు. చివరి ఓవర్‌లో 9 పరుగులు కావాల్సిన సమయంలో ఉనద్కట్ తేలిపోయాడు. ఎస్ఆర్‌హెచ్‌కు ఇది రెండో ఓటమి.

ఐపీఎల్-2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తొలి విజయం నమోదు చేసింది. ఆదివారం ఉప్పల్ మైదానం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో లక్నో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. అయితే 26 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన సన్‌రైజర్స్‌ను హెన్రిచ్ క్లాసెన్(62), నితీశ్ కుమార్ రెడ్డి(56) హాఫ్ సెంచరీలతో ఆదుకున్నారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ వంటి స్టార్ బ్యాటర్లు మాత్రం విఫలమయ్యారు. లక్నో బౌలర్లలో మహ్మద్ షమీ, అవేష్ ఖాన్, ప్రిన్స్ యాదవ్ తలా రెండేసి వికెట్లు చొప్పున పడగొట్టారు.

**పంత్ కెప్టెన్ ఇన్నింగ్స్..**

ఇక 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో ఆరంభంలోనే మిచెల్ మార్ష్(14) వికెట్‌ను కోల్పోయింది. అయితే ఐడైన్ మార్‌క్రమ్(45), కెప్టెన్ రిషబ్ పంత్(68 నాటౌట్) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. మార్‌క్రమ్ ఔటైనప్పటికి.. పంత్ మాత్రం అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. 19.5 ఓవర్లలో టార్గెట్‌ను లక్నో ఛేధించింది. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో హర్ష్ దూబే రెండు వికెట్లు సాధించగా.. ఎషాన్ మలింగ, శివాంగ్ కుమార్ తలా వికెట్ పడగొట్టారు. అయితే

### సిక్సర్ల వర్షం కురిపించిన డేవిడ్, పాటిదార్.. ఐపీఎల్‌లో ఆర్సీబీదే రికార్డు స్కోర్..!



డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ బ్యాటర్లు శివమెత్తిపోయారు. అసలే చిన్న బౌండరీలుండే చిన్నస్వామి స్టేడియంలో టిమ్ డేవిడ్(70 నాటౌట్), రజత్ పాటిదార్(48 నాటౌట్)లు ధనాధన్ ఆటతో సిక్సర్ల వర్షం కురిపించారు. అర్ధ శతకంతో దేవ్‌దత్ పడిక్కల్(50) భారీ స్కోర్‌కు బాటలు వేయగా.. డేవిడ్, పాటిదార్ జోడీ విధ్వంసాన్ని తారా స్థాయికి తీసుకెళ్లింది. డెత్ ఓవర్లలో సిక్సర్ల మీద సిక్సర్లు బాదిన ఈ జంట ఆర్సీబీకి 250 స్కోరందించింది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక స్కోరవ్వడం విశేషం. బోణీ కోసం నిరీక్షిస్తున్న సూపర్ కింగ్స్ రికార్డు లక్ష్యాన్ని ఛేదించాల్సిందే అద్భుతం జరగాల్సిందే. సొంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బ్యాటర్లు పూనకాలు వచ్చినట్టే చెలరేగారు. ఓపెనర్లు శుభారంభమివ్వగా.. దానికి రెండింతలు అన్నట్టు మిడిలార్డర్ బ్యాటర్లు సుడిగాలి ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ల భరతం పట్టారు. ఫలితంగా ఈ సీజన్‌లో అత్యధిక స్కోర్ నమోదు చేసింది ఆర్సీబీ. పవర్ ప్లేలోనే విరాట్ కోహ్లీ(28) ఔటైనా.. దేవ్‌దత్ పడిక్కల్(50) జతగా ఫిలిప్ సాల్ట్(46) స్కోర్ బోర్డును ఉరికించాడు. అర్ధ శతకానికి చేరువైన సాల్ట్‌ను దూబే వెనక్కి పంపాడు. అనంతరం పడిక్కల్‌తో కెప్టెన్ రజత్ పాటిదార్(48 నాటౌట్) సూపర్ కింగ్స్ బౌలర్లను చెడుగుడు ఆడుకున్నాడు. ఓవర్టన్ ఓవర్లో స్కూప్ షాట్‌కు యత్నించిన పడిక్కల్ బౌల్డ్ అయ్యాడు. అయినా.. ఆర్సీబీ స్కోర్ వేగం తగ్గలేదు. చివరి ఐదు ఓవర్లలో టిమ్ డేవిడ్(70 నాటౌట్) ఆకాశమే హద్దుగా.. సిక్సర్లే సిక్సర్లు బాదేశాడు. 16వ ఓవర్ నుంచి మొదలైన అతడి దూకుడు చివరి ఓవర్ వరకూ కొనసాగింది. దాంతో.. ఆర్సీబీ నిర్ణీత ఓవర్లలో వికెట్ల నష్టానికి 250 పరుగుల భారీ స్కోర్ చేసింది.

## స్పోర్ట్స్

### అప్పుడే ఐపీఎల్ బరిలోకి ధోనీ.. హింట్ ఇచ్చిన సీఎస్కే సారథి..!



పంతొమ్మిదో సీజన్‌లో బోణీ కోసం నిరీక్షిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు మరో షాక్. అనుభవజ్ఞుడు, మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ రెండు వారాల కంటే ఎక్కువ రోజులే ఐపీఎల్‌కు దూరమయ్యే అవకాశముంది. చిన్నస్వామిలో ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ టాస్ సందర్భంగా ధోనీ గురించి చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కీలక విషయం వెల్లడించాడు. ఐపీఎల్ ఆరంభ నుంచి ఆడుతున్న ధోనీ ఈసారి ఇంకా మైదానంలోకి దిగలేదు. టోర్నీ మొదలై వారం కావొస్తున్నా తాలా పునరాగమనంపై ఉత్కంఠ కొనసాగుతోంది. మొదట రెండువారాలే అందుబాటులో ఉండడని సూపర్ కింగ్స్ యాజమాన్యం చెప్పినా.. ఆ సమయం మరింత పెరిగేలా కనిపిస్తోంది. స్వయంగా ఆ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ సందర్భంగా ధోనీ గురించి బిగ్ అప్డేట్ ఇచ్చాడు. 'ధోనీ నెమ్మదిగా కోలుకుంటున్నాడు. కొన్నిసార్లు మరింత సమయం పట్టొచ్చు. అతడు మ్యాచ్ ఆడేందుకు సిద్దంగా ఉంటే కచ్చితంగా ఆడిస్తాం. అయితే.. అందుకు కాస్త టైమ్ పట్టేలా ఉంది' అని గైక్వాడ్ తెలిపాడు. కెప్టెన్‌గా ఐదు ట్రోఫీలు కట్టబెట్టిన ధోనీ గైర్హాజరీలో సీఎస్కే పరాజయాల పరంపర కొనసాగుతోంది. తొలి పోరులో రాజస్థాన్ రాయల్స్.. రెండో మ్యాచ్ పంజాబ్ ధాటికి చెన్నై తేలిపోయింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఆర్సీబీతో మ్యాచ్ కోసం టీమ్ బస్సులో ధోనీ కెప్టెన్, జట్టు సభ్యులతో కలిసి చిన్నస్వామికి వచ్చాడు. దాంతో.. వారంలోపు తాలా ఫిట్‌నెస్ సాధించి.. మ్యాచ్‌కు సిద్ధమయ్యే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి.



# డెకాయిట్‌లో రొమాన్స్ సీన్స్ కష్టంగా అనిపించాయి

అడివి శేష్ హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం 'డెకాయిట్'. షానియల్ డియో దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నెల 10న విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ బట్టి చూస్తే..ఇది లవ్‌స్టోరీతో కూడిన యాక్షన్ సినిమా అని అర్థమవుతుంది. ఇందులో హరి పాత్రలో హీరో అడివి శేష్, సరస్వతి పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించనున్నారు. అయితే మృణాల్ తొలిసారి ఇందులో యాక్షన్ సీన్స్ కూడా చేసింది. అంతేకాదు ఓ పాపకు తల్లిగానూ నటించింది. అయితే ఈ సన్నివేశాలన్నీ ఈజీగానే చేసింది కానీ.. రొమాన్స్ సీన్సే కాస్త ఛాలెంజింగ్‌గా అనిపించాయట. ఈ విషయాన్ని స్వయంగా మృణాలే చెప్పింది. డెకాయిట్ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఆదివారం మృణాల్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఈ సినిమాలో ఛాలెంజింగ్‌గా అనిపించిన సన్నివేశాలేంటని ఓ విలేకరి అడగ్గా.. ఈ విధంగా సమాధానం ఇచ్చింది. 'యాక్షన్ సీన్లు నాకు ఇబ్బంది కాలేదు కానీ.. రొమాన్స్ సన్నివేశాలే ఛాలెంజింగ్‌గా అనిపించాయి. ఇదొక డిఫరెంట్ లవ్‌స్టోరీ సినిమా. ఇందులో హీరోపై కోపం ఉన్నప్పటికీ.. పాస్ట్‌లో ప్రేమగా ఉండాలి. రొమాన్స్ చేయాలి. అలా నటించడం నాకు సవాల్‌గా అనిపించింది. సరస్వతి పాత్ర నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది' అన్నారు. ఇక స్టోరీ నచ్చడంతో ఈ సినిమాకు పారితోషికం కూడా తగ్గించుకున్నట్లు మృణాల్ చెప్పుకొచ్చింది.



# 'బైకర్'పై రామ్ చరణ్ ప్రశంసలు .. శర్వానంద్ సినిమాకు మెగా బూస్ట్!

టాలీవుడ్‌లో ఇటీవల విడుదలైన సినిమాల్లో ప్రత్యేక కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం బైకర్. శర్వానంద్ హీరోగా నటించిన ఈ రేసింగ్ బ్యాక్‌డ్రాప్ ఎమోషనల్ డ్రామా మంచి స్పందనను సొంతం చేసుకుంది. దర్శకుడు అభిలాష్ కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ సినిమాపై తాజాగా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ స్పందించడం హాట్ టాపిక్‌గా మారింది. 'బైకర్' గురించి చాలా మంచి విషయాలు వింటున్నానని, ఇలాంటి అరుదైన కాన్సెప్ట్‌తో సినిమా తీసినందుకు యూవీ క్రియేషన్స్‌కు హ్యాట్సాఫ్ అంటూ చరణ్ ప్రశంసలు కురిపించారు. ఇక ఈ సినిమాలో శర్వానంద్, డా. రాజశేఖర్ నటనకు మంచి స్పందన వస్తుండటం ఆనందంగా ఉందని చరణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా తండ్రి--కొడుకు భావోద్వేగాలను హైలైట్ చేస్తూ వచ్చిన సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు అభిలాష్ కృష్ణ ఇలాంటి యూనిక్ కాన్సెప్ట్‌ను ఎంచుకుని తెరకెక్కించడం గొప్ప విషయమని రామ్ చరణ్ అభినందించారు. ప్రస్తుతం కమర్షియల్ ఫార్ములా సినిమాల మధ్య ఇలాంటి కొత్త ప్రయత్నాలు రావడం ఇండస్ట్రీకి మంచి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రామ్ చరణ్ వంటి స్టార్ హీరో నుంచి వచ్చిన ఈ ప్రశంసలు 'బైకర్' సినిమాకు మరింత హైప్ తీసుకువచ్చాయి. ఇప్పటికే పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో రన్ అవుతున్న ఈ చిత్రం, ఇప్పుడు మరింత ప్రేక్షకులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. బైకర్‌పై రామ్ చరణ్ చేసిన కామెంట్స్ సినిమా యూనిట్‌కు పెద్ద బూస్ట్‌గా మారాయి. శర్వానంద్ కెరీర్‌లో మరో సక్సెస్‌గా ఈ చిత్రం నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీ ఏప్రిల్ 30న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కి మంచి టాక్ వచ్చింది. పెద్ది కూడా బాక్సాఫీస్‌ని షేక్ చేయనుందని అంటున్నారు.

# కొత్త అనుభూతిని పంచేలా 'డైమండ్ డెకాయిట్'



పార్థ గోపాల్ హీరోగా నటించి, నిర్మించిన చిత్రం 'డైమండ్ డెకాయిట్'. సూర్య జి. యాదవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మేఘన హీరోయిన్. ఈ నెల 10న ఈ చిత్రం విడుదల కానుంది.. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వాకాడ అప్పారావు, నిర్మాత శిరీష్ రెడ్డి, నటుడు శివాజీ రాజా పాల్గొని, 'డైమండ్ డెకాయిట్' విజయం సాధించాలని ఆకాంక్షించారు. పార్థ గోపాల్ మాట్లాడుతూ-- "సస్పెన్స్, ఎమోషన్స్, థ్రిల్... ఇలా అన్నీ కలిసిన పూర్తి ఎంటర్‌టైనర్ 'డైమండ్ డెకాయిట్'. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది" అని తెలిపారు. "వైవిధ్యమైన కథాంశంతో మా సినిమా తీశాం. థియేటర్‌లో వీక్షించి, యూనిట్‌ని సపోర్ట్ చేయాలి" అని సూర్య జి. యాదవ్ పేర్కొన్నారు.

# సోనాక్షి ప్రెగ్నెన్సీ రూమర్స్‌పై పూనమ్ సిన్హా క్లారిటీ.. నన్ను ఎన్నిసార్లు నానమ్మను చేశారో లెక్కే లేదు..





బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, ఆమె భర్త జహీర్ ఇక్బాల్ వైవాహిక జీవితంపై సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా గత కొంతకాలంగా సోనాక్షి గర్భవతి అనే వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ రూమర్స్‌పై సోనాక్షి తల్లి పూనమ్ సిన్హా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఒక ప్రైవేట్ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడిన పూనమ్ సిన్హా, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై హాస్యాస్పదంగా స్పందించారు. "సోషల్ మీడియా వల్ల నన్ను ఇప్పటికే ఎన్నిసార్లు నానమ్మను చేసేశారో లెక్కే లేదు!" అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఆ సంతోషకరమైన రోజు నిజంగా వచ్చినప్పుడు అందరికీ తెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సోనాక్షి జననం గురించి గుర్తుచేసుకున్న పూనమ్, మా ఇంట్లోకి ఆడపిల్ల అడుగుపెట్టిన రోజు మా జీవితంలోనే గొప్ప రోజు. ఆడపిల్లలు లేని జీవితం అసంపూర్ణంగా ఉంటుంది. ప్రతి ఇంట్లోనూ ఒక ఆడపిల్ల ఉండటం ఎంతో ప్రత్యేకం అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో సోనాక్షి ఎరుపు దుస్తుల్లో కనిపించగా, ఆమె చేతిని పొట్టపై ఉంచుకున్న తీరు చూసి నెటిజన్లు గర్భవతి అని ఊహాగానాలు మొదలుపెట్టారు. దీంతో సోషల్ మీడియాలో మరోసారి ప్రెగ్నెన్సీ రూమర్స్ వైరల్ అయ్యాయి. ఈ తరహా పుకార్లపై గతంలోనే సోనాక్షి సిన్హా తనదైన శైలిలో స్పందించారు. "కేవలం చేతిని పొట్టపై పెట్టుకున్నందుకు నన్ను గర్భవతిని చేసేశారు. మానవ చరిత్రలోనే 16 నెలలు గర్భంతో ఉన్న వ్యక్తిగా నాకు రికార్డు ఇచ్చేశారు" అంటూ సరదాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అటు జహీర్ ఇక్బాల్ కూడా ఒక వేడుకలో సోనాక్షి పొట్టపై చేయి వేసి "జాగ్రత్త" అంటూ సరదాగా స్పందించడం అప్పట్లో వైరల్ అయింది. సోనాక్షి, జహీర్ ప్రేమకథ కూడా ఆసక్తికరమే. 2013లో సల్మాన్ ఖాన్ ఇచ్చిన పార్టీలో తొలిసారి కలుసుకున్న వీరు, దాదాపు ఏడేళ్ల పాటు ప్రేమలో ఉన్నారు. చివరకు 2024లో ముంబైలో సన్నిహితుల సమక్షంలో స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ కింద రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. అనంతరం సినీ ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించారు.



# కింగ్ ఖాన్ హాలీవుడ్ ఎంట్రీ? 'ది వైట్ లోటస్' వెబ్ సిరీస్‌లో షారూఖ్.!

ప్రముఖ హాలీవుడ్ వెబ్ సిరీస్ 'ది వైట్ లోటస్' మూడో సీజన్ గురించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది. బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ ఈ క్రేజీ సిరీస్‌లో నటించబోతున్నారంటూ నెట్టింట పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. హెచ్‌బీఓ ఛానెల్‌లో అత్యంత పాపులర్ అయిన డార్క్ కామెడీ డ్రామా సిరీస్ 'ది వైట్ లోటస్'. దీని మూడో సీజన్ చిత్రీకరణ థాయ్‌లాండ్‌లో జరుగుతోంది. అయితే, ఈ సిరీస్ నుంచి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోనే తప్పుకుందనే వార్తలు వచ్చిన కొద్ది రోజులకే.. ఆ స్థానంలోకి షారూఖ్ ఖాన్ రాబోతున్నారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. షారూఖ్ ఖాన్ ప్రస్తుతం తన సొంత భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడని. హాలీవుడ్ షోలలో నటించే ఆలోచన ఆయనకు ప్రస్తుతానికి లేదని వెల్లడించినట్లు తెలుస్తుంది. మరోవైపు 'ది వైట్ లోటస్' టీమ్ గానీ, షారూఖ్ మేనేజ్‌మెంట్ గానీ ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,